https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 241 | కర్నూలు | బుధవారం అక్టోబర్ 01 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi










# కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు.. ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ దసరా పండుగ వేళ చిన్న కాంట్రాక్టర్లకు శుభవార్త చెప్పింది. దీంతో 2014-19 మధ్య పనులు చేసి సుదీర్ఘ కాలంగా బిల్లుల కోసం వేచిచూస్తున్న చిన్న కాంట్రాక్టర్లకు భారీ ఊరట లభించనుంది. రూ.5 లక్షల మేర పనులు చేసిన అన్ని బిల్లులు చెల్లించాలని ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. అలాగే.. 2019 నుంచి నేటి వరకు చేపట్టిన వాటిలో రూ.5 కోట్ల మేర బిల్లుల చెల్లింపులు కూడా చేస్తున్నట్లు ప్రకటించింది. ఆర్థిక శాఖ నిర్ణయంతో దాదాపు రూ.400 కోట్ల మేర చిన్న కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరనుంది.ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి ఇప్పటి వరకు పలు దఫాలుగా నాటి పెండింగ్ బిల్లుల చెల్లింపులను చేసుకుంటూ వచ్చింది. అయితే.. దసరా పండుగ సందర్భంగా బిల్లుల చెల్లింపుల ప్రక్రియ భారీగా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. ఒకటి, రెండు రోజుల్లో చిన్న కాంట్రాక్టర్ల అకౌంట్లలోకి బిల్లుల సొమ్ము జమ కానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిన్న కాంట్రాక్టర్లు.. సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువు తీరిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.




తిరుమల, అలంకారప్రియుడు.. పూలరంగడు.. తిరుమలేశుడు. సకల జగత్తుకూ జీవదాతలైన సూర్య చంద్రులనే తన వాహనాలుగా మలచుకున్న మాయగాడు. మంగళవారం ఉదయం సూర్యప్రభమీద ఊరేగిన స్వామి, రాత్రి చంద్రప్రభపై విహరించాడు. మెడలో నూరువరహాల ఎర్రెర్రని పూదండతో పగలు సోయగాలు చిందించిన శ్రీనివాసుడు, రాత్రి మల్లెపూవమాల ధరించాడు.బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే వాహన సేవల్లో సూర్యప్రభవాహనం ఒకటి. అత్యంత బరువుతో కూడిన ఈ వాహనంపై కొలువుదీర్చే మలయప్పస్వామికి విశేష పుష్పాలం కరణ చేస్తారు. సూర్యుడికి ప్రతీకగా ఎర్రటి నూరువరహాల పూలను వినియోగిస్తారు. 40 కిలోలపూలతో అల్లిన మాలను మలయప్పస్వామికి అలంకరించారు. కిలో రూ.10 వేల ధర కలిగిన కురువేరును నూరువరహాల పూలమాల కిందనే వినియోగించారు. సంపంగి, కనకంబరం పూల మాలలను కూడా స్వామికి అలంకరించడంతో సూర్యప్రభ వాహనంపై మలయప్పస్వామి ప్రత్యేక అందాలతో భక్తుల హృదయాలను దోచుకున్నారు.రాత్రి చంద్రప్రభ వాహనంపై 60 కిలోల మల్లెపూల మాల ధరించిన మలయప్ప మాడవీధుల్లో భక్తులకు కనువిందు చేశాడు. వెన్నెరేడు చందురుడు. ఆయనకు ప్రతీకగా తెల్లని పూలను రాత్రి అలంకరణలో వాడారు. మల్లె పూలకు ఇది కాలం కాకపోయినా టీటీడీ ఉద్యానవన విభాగం మూడు బృందాల ద్వారా వీటిని సేకరించింది. పుత్తూరు పరిసర ప్రాంతాలు, మధురై వంటి ప్రాంతాల నుంచి కిలో దాదాపు రూ.800 పెట్టి వీటిని తీసుకువచ్చారు. అల్లిన మల్లె మాలలో స్వామి అందం ఇనుమడించింది. ఈ వాహనసేవలోనూ ఐదు కిలోల కురువేరును వినియోగించారు.

వాహన సేవల్లో ప్రదర్శనలుఇవ్వడానికి 28 రాష్ట్రాల నుంచి 6,960 మంది కళాకారులు వచ్చారు. మంగళవారం రాత్రి చంద్రప్రభ వాహన సేవ వరకు దాదాపు 6,400 మంది కళాకారులు తమ అద్భుత విన్యాసాలతో భక్తులను అలరించారు. 24వ తేది రాత్రి పెద్ద శేషుడితో స్వామివారి వాహన సేవలు మొదలయ్యాయి. బుధవారం రాత్రి జరగనున్న అశ్వ వాహనంతో ముగియనున్నాయి.

బంగారు గొడుగు ఉత్సవంమంగళవారం సాయంత్రం తిరుమలలో బంగారు గొడుగు ఉత్సవం నిర్వహించారు. పంతులుగారి రామనాథన్ ఆధ్వర్యంలో క్షురకులు, సిబ్బంది, సభ్యులు కల్యాణకట్టలో గొడుగుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టీటీడీ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యుడు శాంతారామ్, రాష్ట్ర నాయి బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, కల్యాణకట్ట డిప్యూటీఈవో వెంకటయ్య, ఏఈవో అమర్నాథ్, సూపరింటెండెంట్లు రమాకాంత్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహారథంపై దీనిని అలంకరించారు. తొలిరోజుల్లో కొయ్య గొడుగుతో ప్రారంభమై 1952 నుంచి రథానికి బంగారు గొడుగు సమర్పించడం జరుగుతోంది. పంతులుగారి ప్రస్తుత వంశీకుడైన రామనాథన్ సంప్రదాయంగా గొడుగును అందజేశారు.

నేడు మహారథోత్సవంశ్రీవారి బ్రహ్మోత్సవాల్లో గరుడ వాహనసేవ తర్వాత అంతటి ప్రాముఖ్యత ఉన్నది మహారథోత్సవం (చెక్కతేరు). బుధవారం ఉదయం 7 గంటలకు మహారథం కదులుతుంది. 600 ఏళ్లకుపైగా చరిత్ర కలిగిన ఈమహారథంపై శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామిని వేంచేపు చేయనున్నారు. భారీ బరువు, ఎత్తుతో కలిగిన మహారథాన్ని మాడవీధుల్లో తిప్పడం కష్టమైన కార్యక్రమం. అందుకని మూడు నెలల ముందు నుంచే దీనికి కసరత్తు మొదలవుతుంది. ఇప్పటికే రథానికి బ్రేకులు, చక్రాలకు గ్రీసు వేశారు




# కేంద్రమంత్రులతో వరుస భేటీలు

ఢిల్లీ: రాజధానిలో ఏపీ సీఎం చంద్రబాబు నాయకుడి పర్యటన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఆయన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌తో భేటీ అయ్యారు. పూర్వోదయ పథకం కింద ఏపీకి ఆర్థికసాయం కోరారు. పూర్వోదయ నిధులతో ఏపీలోని పలు ప్రాంతాల అభివృద్ధి కోసం.. ప్రణాళికలు రూపొందించినట్లు నిర్మలా సీతారామన్‌కు తెలిపారు. అలాగే.. అమరావతి, పోలవరం ప్రాజెక్టుల..పెండింగ్ నిధులు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఆయన ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రంలో చేపట్టబోయే పలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలవాలని అభ్యర్థించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో కీలకమని ఆయన నొక్కిచెప్పారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం.. ఇవాళ సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షాను సీఎం చంద్రబాబు కలవనున్నారు. కష్టమైన పరిస్థితుల్లో ఏపీకి అండగా నిలుస్తునందుకు కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలపనున్నారు. గత ప్రభుత్వం ద్వారా ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థకు కేంద్రం సహకారం అందించాలని కోరుతారు.అయితే ఇప్పటికీ ఆర్థిక వనరుల పరంగా తీవ్రమైన కొరతను ఎదుర్కొంటున్న రాష్ట్రానికి కేంద్రం నుంచి మరింత సహకారం అవసరమనే విషయాన్ని సీఎం ప్రత్యేకంగా అమిత్ షా దృష్టికి తీసుకెళ్లనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేయనున్నారు. విభజన వల్ల ఏపీ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని నిధుల కేటాయింపులు చేసేలా చూడాల్సిందిగా అమిత్ షాను సీఎం చంద్రబాబు అభ్యర్థించనున్నట్లు సమాచారం.

# 7 కిలోల బంగారం.. 5 కోట్లతో అలంకరణ

## శ్రీమహాలక్ష్మిగా కన్యకాపరమేశ్వరి అమ్మవారు



శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విశాఖ వన్‌టౌన్‌ని శ్రీకన్యకాపరమేశ్వరీ అమ్మవారిని ఏడు కిలో ల బంగారు ఆభరణాలతో మహాల క్ష్మిగా అలం కరించారు. బంగారు చీర, స్వర్ణ కిరీటం, బంగారు పాదాలు, 12 కిలోల వెండి వస్తువులను అలంకరణకు వినియోగించారు. ఐదు కోట్ల రూపాయల కొత్త కరెన్సీతో తోరణాలు కట్టి, మండపాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. మూల విరాట్‌కు 108 సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేసి, 108 స్వర్ణ పుష్పాలతో పూజలు చేశారు.

# బిహార్ ఓటర్ల తుది జాబితా విడుదల చేసిన ఈసీ

పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను చేపట్టిన ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు మధ్యాహ్నం 3.00 గంటలకు ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. సవరించిన ఓటర్ల జాతాను ఈసీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.బిహార్‌లో 22 ఏళ్ల తర్వాత స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను ఈసీ చేపట్టడం విశేషం. ఓటర్ల తుది జాబితా ఆధారంగానే అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించనుంది. తుది జాబితా కాపీలను అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు పంపిస్తామని బీహార్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) తెలిపారు. వీరితో పాటు గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు కూడా ఈ జాబితాను షేర్ చేస్తామని చెప్పారు







# ఏపీలో పలుచోట్ల భారీ వర్షాలు..

## విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక

విజయనగరం, విశాఖ, అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో రాగల మూడు గంటల్లో పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.రాగల 3 గంటల్లో విజయనగరం, విశాఖ, అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలోనే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడరాదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ హెచ్చరించారు. అవసరం అయితేనే తప్ప బయటకు రావద్దని అన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# వరికెపూడిసెలను పూర్తి చేద్దాం: సీఎం



అమరావతి, సెప్టెంబరు 30: పల్నాడు జిల్లావాసుల చిరకాలవాంఛ వరికెపూడిసెల ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడంపై దృష్టి సారించాలని సీఎం చంద్రబాబు జల వనరుల శాఖను ఆదేశించారు. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గంగులకుంట్లలోని వరికపూడి వాగుపై ఈ ఎత్తిపోతలను తలపెట్టారు. వరద సమయంలో నాగార్జునసాగర్ ఫోర్‌షోర్ నుంచి రోజుకు 1.55 టీఎంసీల చొప్పున ఎత్తిపోసి.. పైప్‌లైన్ నెట్‌వర్క్ ద్వారా 24,500 ఎకరాలకు సాగు, 20,000 మందికి తాగునీటిని అందించడం ఈ పథకం ఉద్దేశం. దీనిపై సోమవారం రాత్రి సీఎం సమీక్ష జరిపారు. దీని ప్రారంభ అంచనా రూ.340 కోట్లు. ఇప్పుడు రూ.643 కోట్లకు పెరిగింది. కేంద్రఅటవీ,పర్యావరణశాఖఅనుమతుల దరఖాస్తు చేయనున్నారు.

# సంపాదకీయం

## ఓ వైపు జాతీయ వాదం.. మరో వైపు విభజనవాదం

భారతదేశం ప్రస్తుతం రెండు వ్యతిరేక దిశల్లో పయనిస్తోంది. ఒకవైపు జాతీయవాద భావనలు బలపడుతుండగా, మరోవైపు విభజన శక్తులు కూడా ఊపందుకుంటున్నాయి. ఈ విరుద్ధతలు సమాజంలో ఉద్రిక్తతలను పెంచుతున్నాయి.దేశవ్యాప్తంగా జాతీయవాద భావనలు పటిష్టమవుతున్నాయి. విద్యా సంస్థల్లోనూ ఈ పోకడ స్పష్టంగా కనిపిస్తోంది. దక్షిణాది నుంచి ఉత్తరాది వరకు, ప్రముఖ యూనివర్శిటీల్లో జాతీయ భావనలతో కూడిన సంఘాలు విజయాలు సాధిస్తున్నాయి. ఇది కేవలం విద్యార్థి రాజకీయాలకే పరిమితం కాదు.. స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీలు మరియు పార్లమెంటరీ ఎన్నికల్లో కూడా జాతీయవాద పార్టీలు తమ ఆధిక్యతను నిరూపిస్తున్నాయి. అంతేకాకుండా, ధార్మిక జాగృతి ఒక ఉద్యమ రూపం దాలుస్తోంది. ఆలయ పర్యటనలు పెరుగుతున్నాయి, భక్తుల సంఖ్య గణనీయంగా వృద్ధి చెందుతోంది. ఈ ధోరణి సమాజంలో ఐక్యతను ప్రోత్సహిస్తుంది, కానీ దీనిని విచ్ఛిన్న శక్తులు దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. జాతీయవాదం బలపడటం దేశ ఐక్యతకు బలమిస్తుంది, అయితే ఇది అతివాద రూపాలు దాల్చకుండా చూడాలి.జాతీయవాదం పెరుగుతున్నప్పటికీ, దీనికి విరుద్ధంగా కులం, మతం ఆధారిత విభజనలు కూడా బలపడుతున్నాయి. రాష్ట్ర స్థాయి, జాతీయ ఎన్నికల్లో ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా సమాజాన్ని చీల్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది కేవలం రాజకీయాలకే పరిమితం కాదు.. సామాజిక స్థాయిలో కూడా విష సంస్కృతిని ప్రోత్సహిస్తోంది. అంతేకాకుండా, ఉగ్రవాద కార్యకలాపాలు చిన్న పట్టణాలకు విస్తరిస్తున్నాయి. గతంలో పెద్ద నగరాలకే పరిమితమైన ఈ సమస్య, ఇప్పుడు గ్రామీణ మరియు చిన్న పట్టణాల్లోనూ వ్యాపిస్తోంది. వివిధ రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు డిజిటల్ మాధ్యమాల ద్వారా విధ్వంసకర చర్యలకు పాల్పడుతున్నట్లు బయటపడుతోంది. ఈ విభజనలు సమాజ ఐక్యతను బలహీనపరుస్తాయి. ఇవి దీర్ఘకాలిక సవాళ్లను సృష్టిస్తాయి.దేశంలో మత ఆధారిత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు పెరుగుతున్నాయి. ప్రముఖ నగరాల్లో విదేశీ భావనలతో కూడిన నినాదాలు, చిహ్నాలు కనిపిస్తున్నాయి, ఇది దేశీయ ఐక్యతకు హానికరం. కొన్ని న్యాయస్థానాల తీర్పులు ఇలాంటి చర్యలకు మార్గం సుగమం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఫలితంగా అల్లర్లు, హింసాత్మక సంఘటనలు పెరుగుతున్నాయి. వివిధ రాష్ట్రాల్లో ఈ సమస్యలు తీవ్రమవుతున్నాయి. మత సంబంధిత చిహ్నాలు నినాదాలు హింసకు దారితీస్తున్నాయి. స్థానిక సంస్కృతి, పండుగలపై అభ్యంతరాలు లేవనెత్తడం ద్వారా ప్రభుత్వాలు కూడా జోక్యం చేసుకోవాల్సి వస్తోంది. ఈ ధోరణి మత సామరస్యాన్ని దెబ్బతీస్తుంది.. సమాజంలో భయాందోళనలను పెంచుతుంది.ఈ విద్వేషాల వెనుక కొన్ని విచ్ఛిన్నకర గ్రూపులు, బయటి ప్రభావాలు ఉన్నట్లు కనిపిస్తోంది. పొరుగు దేశాల్లో రాజకీయ మార్పులు జరిగిన తరహాలో, భారతదేశంలో కూడా ఇలాంటి ప్రయత్నాలు జరుగుతున్నాయి. చిన్న గ్రూపులు స్థానిక స్థాయిలో ప్రభావం చూపుతూ, జాతీయ ఐక్యతను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నాయి. చారిత్రక ఘటనల సమయంలో కూడా ఇలాంటి నినాదాలు, చర్యలు కనిపిస్తున్నాయి, ఇది ఒక వ్యూహాత్మక ప్యాటర్న్‌ను సూచిస్తుంది. ఈ గ్రూపులు సమాజాన్ని విభజించడం ద్వారా దేశ స్థిరత్వాన్ని దెబ్బతీయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి ప్రభావాలు దీర్ఘకాలంలో దేశ భద్రతకు ముప్పు కలిగిస్తాయి.జాతీయవాదం, విచ్ఛిన్న శక్తుల మధ్య ఈ సంఘర్షణ దేశ భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది. ఐక్యతను పటిష్టం చేస్తూ, విభజనలను అరికట్టడం అవసరం. లడఖ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించినప్పుడు స్థానికులు ఆనందోత్సవాలు జరుపుకున్నారు. అయితే కొద్ది కాలంలోనే రాష్ట్ర హోదా కోసం డిమాండ్ ప్రారంభమైంది. ఇది సహజసిద్ధమైన స్థానిక హక్కుల పోరాటం కాకుండా, ప్రణాళికబద్ధమైన రాజకీయ తద్వారా అంతర్జాతీయ దష్టి ఆకర్షించాలనే ప్రయత్నం అని చెప్పవచ్చు. మెగసెసె అవార్డు గ్రహీత సోనమ్ వాంగ్‌చూ, ఈ ఉద్యమానికి ప్రధాన నాయకుడిగా ఎదిగారు. ఆయన నడిపిన సంస్థలకు లైసెన్స్ రద్దు కావడమే మొదటి ఘర్షణ. వాంగ్‌చూ తండ్రి కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి కావడం వలన ఆయన రాజకీయ నేపథ్యం కూడా దృష్టిలో ఉంచుకోవాల్సిన అంశం. ఆయన సంస్థలకు ఇచ్చిన భూమి లీజు రద్దు తరువాత ఆయన క్రమంగా రాష్ట్ర హోదా ఉద్యమం మొదలు పెట్టారు. అయితే ఇక్కడ ప్రశ్న ఏమిటంటే ? ఒక విద్యా, సాంస్కృతిక కార్యకర్త ఒక్కసారిగా ఎందుకు హింసాత్మక ఉద్యమానికి పూనుకుంటారు? సమాధానం ? ఒకవైపు వ్యక్తిగత నష్టం, మరోవైపు రాజకీయ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్న వ్యూహం.లడఖ్ ఉద్యమాన్ని కేవలం స్థానిక అసంతృప్తిగా చూడటం తేలికైన నిర్ణయమే అవుతుంది. వాంగ్‌చూ ప్రసంగాలు శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లో జరిగిన అల్లర్ల తీరును పోలి ఉన్నాయని పరిశీలకులు చెబుతున్నారు. ఇక అరెస్ట్ అయిన వారిలో కొందరు నేపాల్‌కు చెందినవారు కావడం కూడా ఈ వాదనను బలపరుస్తోంది. చిన్నచిన్న ప్రాంతాల్లో హింస చెలరేగించడం ద్వారా ప్రపంచ మీడియా అటెన్షన్ పొందాలన్న గ్లోబల్ ప్రొటెస్టు మోడల్ ఇక్కడ ప్రయోగించినట్లు కనిపిస్తోంది.ప్రభుత్వాలు, సమాజం, విద్యా సంస్థలు కలిసి ఈ సవాళ్లను ఎదుర్కోవాలి. విచ్ఛిన్నకర శక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే సమతుల్యమైన సమాజాన్ని నిర్మించవచ్చు.

## ఘనంగా దుర్గాష్టమి వేడుకలు -తెప్పోత్సవంలో శ్రీ మంచాలమ్మ







మంత్రాలయం , సెప్టెంబర్ 30,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో దేవి శరన్నవరాత్రులల్లో భాగంగా మంగళవారం దుర్గాష్టమి వేడుకలు పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థుల అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. దుర్గాష్టమి పురస్కరించుకుని శ్రీ మంచాలమ్మ దేవికి సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి ప్రత్యేక అలంకరణ చేసివిశేష పంచామృతాభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా శ్రీ దుర్గా దేవి అలంకరణలో ఉన్న శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. దుర్గాష్టమి సందర్భంగా సాయంత్రం పుష్కరిణిలో మంచాలమ్మ దేవిని తెప్పోత్సవంలో ఊరేగించారు. ముందుగా మంచాలమ్మ సన్నిధిలో దుర్గాదేవికి పీఠాధిపతులు ప్రత్యేక పూజలు , చేసి అక్కడ నుంచి భక్తులు కోలాటాలు మధ్య పుష్కరిణి వరకు తీసుకువచ్చి ప్రత్యేకంగా అలంకరణ చేసిన తిప్పోత్సవంలో దుర్గాదేవిని అధిష్టించి పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు ప్రత్యేక పూజలు చేసి పుష్కరిణిలో ఊరేగించారు. అనంతరం రాఘవేంద్ర స్వామి ముఖద్వారం నుండి పురవీధుల గుండా దుర్గాదేవిని భక్తుల కోలాటాల మధ్య ఊరేగించారు.

## శ్రీ దుర్గా దేవి అలంకరణలో శ్రీ మంచాలమ్మ



మంత్రాలయం, సెప్టెంబర్ 30,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో గ్రామ దేవత శ్రీ మంచాలమ్మ శ్రీ దుర్గా దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా మంగళవారం దుర్గాష్టమి పురస్క రించుకుని పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ఆధ్వర్యంలో, శ్రీ మంచాలమ్మకు విశేష అభిషేకాలు నిర్వహించారు. అనం తరం అమ్మ వారికి ప్రత్యేక అలంకరణ చేసి పవిశేష పూజలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందు గా శ్రీ దుర్గా దేవి అలంకరణలో ఉన్న శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## రోడ్డు ప్రమాద ఘటనపైగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి టీజీ భరత్



కర్నూలు, సెప్టెంబర్ 30 (శ్రీచక్ర ): కర్నూలు జిల్లా పత్తికొండలో జరిగినరోడ్డు ప్రమాదఘటనపైరాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమంత్రి టీజీ భరత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు చనిపోవడం తనను ఎంతో బాధ కలిగించిందనిఆయనఒకప్రకటనలోతెలిపారు.మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రుల కు మెరుగైన వైద్యం అందించాలని ఆయన వైద్యులను ఆదేశించారు.

## ఘనంగా రమాకాంతరెడ్డి జన్మదిన వేడుకలు





పెద్దకడబూరు, సెప్టెంబర్ 30, ( శ్రీ చక్ర ): మండల పరిధిలోని కంబలదిన్నె జాలవాడి,హె.చ్.మురవని,కంబదహాల్, మేక డోన, కల్లుకుంట,చిన్నతునీబలం, రంగాపురం, హనుమాపురం, రాగిమాన్ దొడ్డి, గంగులపాడు, పెద్ద కడబూర్ తదితర గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలసి మంగళవారం టిడిపి తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతారెడ్డి స్వగృహం నందు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా టిడిపి తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డిని పూలమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మాట్లాడుతూ మండలంలో ఏ ఒక్కరికి కష్టమొచ్చినా నష్టం వచ్చిన వెన్నంటు ఉండి నడిపే మహా నాయకుడు, ఇలాంటి మచ్చలేని, ఎవరికి తలొగ్గని, నాయకుడు నరవరమా కాంతరెడ్డి అని కొనియాడారు. మండలంలో ఏ పని కావాలన్నా ఎవరితో ఒక్క రూపాయి కూడా ఆశించిన వ్యక్తి మా నాయకుడు రమాకాంత్ రెడ్డి అన్నారు. అనంతరం నర్వ రమాకాంత రెడ్డి మాట్లాడుతూ నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి నాయకుడికి ,కార్యకర్తలకు,అభి మానులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హాజరత్ వలి, గౌస్ మోదిన్ పటేల్, మల్లికార్జున,మీసేవ ఆంజనేయులు,దుమ్మల శివన్న, సత్యన్న గౌడ్, బొగ్గుల తిక్కన్న, నరసన్న, సందీప్, రామలింగడు, జనార్దన్, మహాదేవ, అల్లప్ప, ముక్కన్న,ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నమ్మకంతో పార్టీలో చేరుతున్నాం



పెద్దకడబూరు, సెప్టెంబర్ 30, ( శ్రీ చక్ర): మంత్రాలయం వైసిపి ఎమ్మెల్యే వై.బాలనాగరెడ్డి నమ్మకంతో, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్నామని చిన్న తుంబలం గ్రామానికి చెందిన వాలంటరీ విభాగం మండల అధ్యక్షుడు నర్సిమాచారి, భాస్కర్, వీరేష్,శాంతప్ప, అమ్రేష్,సునీల్, రాజు, శరన్ గౌడ్ లతో పాటు మరికొద్దిమంది అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము ఏ పార్టీలకు చెందిన వారము కాదని, సామాన్య కులవృత్తులు, కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. మాకు న్యాయం చేసే నాయకుడు వైపే మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోయ వెంకటేష్,శివ, బాలరాజు,నరసయ్య, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తలకు డిజిటల్ బుక్ శ్రీరామరక్ష...... రామ్మోహన్ రెడ్డి





పెద్దకడబూరు,సెప్టెంబర్ 30, ( శ్రీ చక్ర ): మండలంలో ఉన్న వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు డిజిటల్ బుక్ శ్రీరామరక్ష అని వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో డిజిటల్ బుక్ శ్రీ రామ రక్షా అనే పుస్తకాన్ని ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో వైసీపీ నాయకులకు గానీ కార్యకర్తలకు గానీ ఎలాంటి అన్యాయం జరిగిన ఎవరైనా కూటము నాయకులు, అధికారులు దౌర్జన్యానికి పాల్పడిన శ్రీరామ రక్ష అనే పుస్తకంలో అన్యాయం చేసిన కూటమి ప్రభుత్వ నాయకులు అధికారులు వారి పేర్లను వివరంగా రాసి ఉంచితే రాబోయే రోజుల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో రాగానే వారి లెక్కలు తేలుస్తామని, ఎవరు భయపడాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు డిజిటల్ బుక్ శ్రీరామరక్ష అనే పుస్తకాన్ని ఆవిష్కరణ జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్ రెడ్డి శివారెడ్డి బ్రహ్మయ్య చారి అల్లప్ప ముక్కరన్న, శాంతి మూర్తి, మొత్రూదస్తగిరి,మొ ట్రూ ఈరన్న, దయ్యాల మహబూబ్, ప్రసాద్,రాజు,ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ కార్యాచరణ

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి , జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం డిసిపి కరుణాకర్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటి సి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నా రు. రెండు విడతలలో స్థానిక సంస్థలను, 3 విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జి ల్లాలో మొదటి విడతలో 7 మండలాలు, రెండవ విడుదల ఆరు మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయ ని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు భద్రత బలగలు ఉండేలా చూడాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీ ణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎంసిసి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టీ మండల అధికారులు రిపోర్ట్ అందించాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేలా ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘ నలు చేస్తే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, శాంతి భద్రతలు కూడా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పో లింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసర మైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజే షన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామి నేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధుల పై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహ న కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాల ని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. డి స్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి -పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ×డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ, స్ట్రాంగ్ రూమ్, నామినేషన్ సెంటర్, పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మేర పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అక్టోబర్ 9 నోటిఫికేషన్ విడుదల చేసిన దగ్గర నుంచి ఎస్.ఎఫ్.టి పని చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ ఒ పీజి కళాశాల, మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల వద్ద అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహ ణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం రవాణా చేస్తే తనిఖీలు చేపట్టే ఫీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , జెడ్పీ సిఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లపై పర్యవేక్షణ తప్పనిసరి

## ఆహార నాణ్యతలో రాజీ పడొద్దని స్పష్టీకరణ

## కోఆర్డినేటర్లకు కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, సెప్టెంబర్ 30 (శ్రీచక్ర): నగరంలోని 5 అన్న క్యాంటీన్లపై కోఆర్డినేటర్ల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని, ప్రతి రోజు మూడు పూటలా స్వయంగా తనిఖీ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. మంగళవారం ఆయన పరిమళ నగర్, ప్రభుత్వ ఆసుపత్రి, సెట్కూరు కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటీన్లను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలకు అందించే అన్నపూర్ణ భోజనంలో ఎటువంటి రాజీ ఉండకూడదని, ఆహార నాణ్యతను మూడు పూటలా కచ్చితంగా పరిశీలించాలని సూచించారు. వడ్డించే సమయం, పరిసరాల పరిశుభ్రత, పాత్రల శుభ్రత, శ్రద్ధగా ఆహారం వడ్డించడం అన్నీ తప్పనిసరిగా పాటించాలని, ఆహారం వడ్డించే సిబ్బంది చేతులకు బ్లౌజులు, రక్షణ వస్త్రాలు వేసుకోవాలని సూచించారు.అలాగే నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వద్ద వర్క్ ఇన్స్పెక్టర్లు తప్పనిసరిగా ఉండాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. సెంట్రల్ ప్లాజా వద్ద పెయింటింగ్ పనులను స్వయంగా పరిశీలించిన ఆయన, అక్కడ వర్క్ ఇన్స్పెక్టర్ అందుబాటులో లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

# శ్రీ దుర్గా దేవి అలంకరణలో శ్రీ మంచాలమ్మ



మంత్రాలయం, సెప్టెంబర్ 29,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాల యంలో గ్రామ దేవత శ్రీ మంచాలమ్మ శ్రీ దుర్గా దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా మంగళవారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, శ్రీ మంచాలమ్మకు విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి ప్రత్యేక అలంకరణ చేసి పవిశేష పూజలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా శ్రీ దుర్గా దేవి అలంకరణలో ఉన్న శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# వెండి రథాన్ని ప్రారంభించిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్



కర్నూలు, సెప్టెంబర్ 30 (శ్రీచక్ర): నగరంలోని పూల బజారులో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో భక్తుల సహకారంతో రూపొందించిన వెండి రథాన్ని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం వెండి రథానికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వెండి రథం ఆలయంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే దేవి శరన్నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని సరస్వతి దేవి అవతారంలో అలంకరణలో ఉన్న అమ్మవారిని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు వాయుగండ్ల సుబ్బారావు, చిలుకూరు నందకిషోర్,మారం శ్రీనివాసులు, కొండ నాగరాజు, ద్వారకానాథ్, సాయిబాబా, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ భక్తుల సహకారంతో అమ్మవారికి వెండి రతాన్ని తయారు చేయించినట్లు తెలిపారు. ఈ రతాన్ని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషంగా ఉందని చెప్పారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు శాంతి సౌభాగ్యాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. అలాగే దేవి శరన్నవరాత్రి వేడుకలను ఆలయంలో ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ వేడుకల సందర్భంగా అమ్మవారు ప్రతి రోజు ఒక అలంకరణతో భక్తులకు దర్శనమిస్తున్నారని తెలియజేశారు.

# శ్రీ జోగుళాంబా సమేత బాలబ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, సెప్టెంబర్, 30: (శ్రీచక్ర): దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున అలంపూర్ క్షేత్రంలో వెలసిన శ్రీ జోగుళాంబా సమేత బాలబ్రహ్మేశ్వర స్వామి, అమ్మవార్లకు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పట్టువస్త్రాలను సమర్పించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అమ్మవారిని,స్వామివారిని దర్శించుకుని పట్టువస్త్రాలను సమర్పించారు. తొలుత బాలబ్రహ్మేశ్వర స్వామి వారికి అభిషేకం చేశారు.. ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్ కు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. పట్టువస్త్రాల సమర్పణ అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం తో తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరపున ప్రతి ఏటా పట్టు వస్త్రాలు సమర్పించే ఆనవాయితీని పాటిస్తూ, జోగుళాంబా సమేత శ్రీబాలబ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించడం జరిగిందన్నారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు..స్వామి, అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కలెక్టర్ వెంట దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ బి.సుధాకర్ రెడ్డి, అలంపూర్ జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రమశిక్షణ తో ప్రపంచాన్నే మార్చవచ్చు-డాక్టర్. శంకర్ శర్మ



కర్నూలు స్పోర్ట్స్, సెప్టెంబర్ 30 (శ్రీచక్ర) : నగరంలోని కిడ్స్ వరల్డ్ పార్క్ లో టీజీవీ – టీజీబీ తైక్వాండో అకాడమి ఆధ్వర్యంలో క్రీడాకారులకు బెల్టులు ప్రదానం చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ తీసుకుంటున్నందుకు అభినందించారు. మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ తీసుకోవడం వల్ల క్రమశిక్షణ ఏర్పడుతుందన్నారు. మార్షల్ ఆర్ట్స్ లో యోగా, ధ్యానం, వ్యాయామం ఉన్నాయని అందువల్ల 25 సంవత్సరాలుగా విద్యార్థులను మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ తీసుకోవాలని ప్రోత్సహిస్తున్నానని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఊబకాయంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఊబకాయం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తాయని అందువల్ల అందరూ వ్యాయామం చేయాలని సూచించారు. మంచి ఆహారం తీసుకోవాలని బయట ఫాస్ట్ ఫుడ్ ఐటమ్స్ తినకూడదని తెలిపారు. డిజిటల్ యుగంలో మంచి చెడ్డ తెలుసుకునే పరిస్థితిలో యువత లేదని అందువల్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బన్ని ఉత్సవం ప్రశాంతంగా జరుపుకోవాలి

**దేవరగట్టు పరిసర గ్రామాల్లో ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు అవగాహన సదస్సులు**

**అక్రమ మద్యం , నాటుసారా కట్టడికి గట్టి చర్యలు చేపట్టాం**

**5 చెక్ పోస్టులు , 10 పికెట్లు ఏర్పాటు చేశాం**

**ఘర్షణలకు పాల్పడే వారిని , అక్రమ మద్యం రవాణా చేసే వారిని గుర్తించి 198 మంది పై బైండోవర్ లు నమోదు**

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు, సెప్టెంబర్ 30 (శ్రీచక్ర): దసరా పండుగను పురస్కరించుకొని అక్టోబర్ 2 (గురువారం) వ తేది రాత్రి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా జరిగే దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టిందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం తెలిపారు.ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బన్ని ఉత్సవానికి 800 మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఇందులో 7 మంది డిఎస్పీలు, 50 మంది సిఐ లు / ఆర్ ఐ లు, 59 మంది ఎస్సైలు / ఆర్ ఎస్సైలు , 95 మంది ఎఎస్సై / ఎఆర్ ఎస్సైలు మరియు హెడ్ కానిస్టేబుళ్ళు / ఎఆర్ హెడ్ కానిస్టేబుల్స్ , 200 మంది సివిల్ , ఎఆర్ కానిస్టేబుళ్ళు , 18 మంది స్పెషల్ పార్టీ పోలీసులు , 90 మంది హోంగార్డులు బన్ని ఉత్సవం బందోబస్తు విధులలో పాల్గొంటారని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి నిఘా ఏర్పాటు చేసిందన్నారు. బన్ని ఉత్సవంలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి, అల్లర్లు, నిప్పులు విసరడం వంటివి చేస్తే అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బన్ని ఉత్సవం అనేది సంప్రదాయం, కర్రల సమరం కాదు, కర్రల సమరం అనేదే లేదు. అది అపోహ మాత్రమేనన్నారు. కర్రల సమరం, కర్రల సమరానికి సమాయత్తం అనే పదాలు మీడియాలో వాడకూడదని వారికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కొందరు సృష్టించినదే , జైత్రయాత్రలో ఊరేగింపుగా వెళ్ళడానికి దేవుని ముందు నాట్యం చేసే దానికి కర్రలతో వెళతారన్నారు. కొందరు వ్యక్తులు మనస్పర్ధలతో ఈవిధంగా కర్రలతో దాడులకు పాల్పడడం చేస్తున్నారన్నారు. అటువంటి వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. నెరణికి , నెరణికి తాండ, కోత్తపేట గ్రామస్తులు ఊరేగింపుగా వెళ్లేటప్పుడు మా గ్రామానికి విగ్రహాన్ని తీసుకెళ్తే వర్షాలు పడి , పంటలు బాగా పండుతాయనే నమ్మకంతో ఈవిధంగా చేస్తారన్నారు. బన్ని ఉత్సవంలో మద్యం సేవించి రింగులు గల కర్రలతో ఉత్సవంలో పాల్గొనడం వల్ల తలలకు గాయాలు కావడం వంటి దుష్పరిమాణాలపై దేవరగట్టు చుట్టు ప్రక్కల నెరణికి,కొత్తపేట, అరికెర, ఎల్లార్తి, గ్రామాలలో పోలీసు మరియు రెవిన్యూ శాఖల సమన్వయంతో ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు.దేవరగట్టు పరిసర గ్రామాల్లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహిస్తున్నాము. ముందు జాగ్రత్తల చర్యల్లో భాగంగా ఇంతకు మునుపు ఘర్షణల్లో పాల్పడ్డ వారిని మరియు అక్రమ మద్యం రవాణా చేసే వారిని గుర్తించి 198 మందిని బైండోవర్ చేసి అదుపులోకి తీసుకున్నామ న్నారు. దేవరగట్టు చేరుకునే పరిసర గ్రామాల్లోనూ, ప్రధాన రహదారుల్లోనేకాక చిన్నచిన్న దారుల్లోనూ బందోబస్తు, చెక్ పోస్టులుఏర్పాటుచేసి తనిఖీలు నిర్వహిస్తున్నాము. ఉత్సవంలో ఎలాంటి రక్త గాయాలు కాకుండా పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. సర్వీసులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నాం. బన్ని ఉత్సవం ప్ర శాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, భక్తుల్లో మార్పు రావాలని, ఈ కర్రల సమరానికి స్వస్తి పలకాలని దేవరగట్టు పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు

# అమ్మవారి విగ్రహాన్ని సందర్శించిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్



కర్నూలు, సెప్టెంబర్ 30 (శ్రీచక్ర): దేవి శరన్నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని నగరంలోని ఎన్ఆర్ పేటలో టీజీబీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహాన్ని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ దర్శించుకున్నారు .ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహానికి ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కౌశిక్, బొందలి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్ ,టిడిపి నాయకులు హనుమంతరావు చౌదరి, నిర్వాహకులు నరసింహ, లక్ష్మన్న ,మోహన్ రావు ,ఉదయ్ శంకర్, రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ లా సహకారంతో ఇక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు .ప్రతి సంవత్సరం వారి సహకారంతోనే దేవి శరన్నవరాత్రి వేడుకల సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు శాంతి సౌభాగ్యాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు.

# శ్రీ మఠంలో హిందూపురం ఎంపీ పార్థసారథి



మంత్రాలయం , సెప్టెంబర్ 30, (శ్రీచక్ర) :ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం మంగళవారం హిందూపురం ఎంపీ పార్థసారథి మంత్రాలయం వచ్చారు. వీరికి మఠం అధికారులు స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతి ఇచ్చారు .అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వీరికి పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు శేషవస్త్రం కప్పి , ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

# జాలవడి గ్రామ టిడిపి అధ్యక్షులుగా బోయ ఎంకన్నను నియమించిన మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్. రాఘువేందర్ రెడ్డి,



ఎమ్మిగనూరు,(పెద్దకడబూరు), సెప్టెంబర్,30 (శ్రీ చక్ర):– పెద్దకడు బూరు మండల పరిధిలోని జాలవడి గ్రామంలో గత కొన్ని నెలల నుండి జాలవడి గ్రామ టిడిపి అధ్యక్షులుగా నువ్వా – నేనా అంటూ ముఖాముఖి త్రిముఖ పోటీలో ఉన్న జాలవడి గ్రామ టిడిపి అధ్యక్షుని పదవి కోసం నువ్వా – నేనా అంటూ పైరవీలు చేస్తూ నేనంటే నేనే అంటూ చెప్పుకుం టున్న కొంతమంది టీడీపీ వర్గీయులకు ఈ రోజుతో తెరపడింది. మంత్రా లయం టిడిపి ఇన్చార్జి ఎన్.రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు జాలవడి గ్రామ టిడిపి అధ్యక్షులుగా బోయ వెంకన్నను నియమిస్తూ టిడిపి జాలవడి గ్రామ అధ్యక్ష నియామక పత్రాన్ని అందజేశారు. జాలవడి గ్రామ టిడిపి అధ్యక్షునిగా నేనంటే నేనే అంటూ చెప్పుకుంటున్న వారికి ఈ రోజుతో తెరపడినట్లు ఉందని సమాచారం. మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్.రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు జాలవడి గ్రామ టిడిపి అధ్యక్షునిగా బోయ ఎంకన్న,జనరల్ సెక్రెటరీగా బోయ సింగే తాయన్న,ఉపాధ్యక్షులుగా బోయ భీమన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రాముడు, బి.పార్వతి, మిడత సరస్వతి,కార్యదర్శులుగా బి.లక్ష్మన్న,బి.భీమేష్, కోశాధికారిగా కే.లక్ష్మన్న వీరందరినీ ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్.రాఘవేందర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, పెద్దకడుబూరు మండల అధ్యక్షులు జి.మల్లికార్జున ఆదేశాల మేరకు వీరందరినీ జాలవడి గ్రామ టిడిపి కమిటీకి ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు తెలిపారు.

## రాజ్యసభ సభ్యులు సతీష్ బాబుకి నాగేంద్ర అభినందనలు



కాజులూరు, సెప్టెంబర్ 30( శ్రీచక్ర) రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుకి బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమలవేనణి సత్యనారాయణ తనయుడు జనసేన యువనేత డాక్టర్ నాగేంద్ర అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన మంగళ వారం ఈ విషయాన్ని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.సతీష్ బాబుకు బీసీసీఐ ఇన్ఫ్రాస్ట్ర కల్చర్ కమిటీ సభ్యులుగా నియమించడం ఆంధ్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని ఉత్తరాదిని ఎక్కువ క్రికెట్ క్రీడాకారులు ఉండడం జరుగుతుందని అయితే దక్షిణాదిన మన ఆంధ్రప్రదేశ్ కు ఎక్కువమంది క్రికెటర్లుగా అవకాశం ఇచ్చేందుకు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ద్వారా నెరవేరనుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఇది ఒక శుభపరిణామని నాగేంద్ర పేర్కొన్నారు.ఇప్పటికే సతీష్ బాబు ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అయితే మన కాకినాడ జిల్లా నుండే యువ క్రికెట్ క్రీడాకారులు రావడం జరుగుతుందని ఈసందర్భంగా డాక్టర్ నాగేంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఓదూరులో ఘనంగా దుర్గాష్టమి వేడుకలు
## ప్రత్యేక పూజలు చేసిన మంత్రి సుభాష్





రామచంద్రపురం, సెప్టెంబర్ 30( శ్రీచక్ర) :రామచంద్రపురం మండలం ఓదూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ గోపాల స్వామి, శ్రీ సోమేశ్వరస్వామి, సీతారామ స్వామి వారి ఆలయంలో మంగళవారం దుర్గాష్టమి పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీసోమేశ్వరస్వామి వారి ఆలయంలో లక్ష బిల్వార్చన, గోపాలస్వామి వారి ఆలయంలో లక్ష తులసి పూజ లు దొంతుకుర్తి ఈశ్వరశర్మ,ఖండవల్లి సూర్యనారాయణాచార్యులు యాజ్ఞికత్వంలో ఏక కాలంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుబాష్ స్వామివార్లను ధర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. ముందుగా మంత్రి సుభాష్ కు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ అమ్మవారి దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. మంత్రి సుభాష్ తో పాటు ఆలయ అర్చకులు చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, చక్రవర్తుల శ్రీనివాస చక్రవర్తి, వేలూరి సూర్య ప్రకాశరావు, కూటమి నాయకులు కొండేపూడి సత్తిబాబు, సలాది కృష్ణ, కొండేపూడి సురేష్, మాజీ సర్పంచ్ కొండేపూడి జానకిరామయ్య, వింజమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

సూర్యాపేట : దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని.. భక్తిశ్రద్ధలతో నవరాత్రులు చేసే పూజలు ఫలించి భక్తులు కోరిన కోర్కెలు నెరవేరాలని మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. దేవీ నవరాత్రుల సందర్భంగా మంగళవారం సూర్యపేట జిల్లా కేంద్రంలోని జేజే నగర్‌లో గల కనకదుర్గమ్మ తల్లి దేవాలయంతో పాటు చంద్రన్నకుంట, ఇందిరమ్మ కాలనీ, నెహ్రూనగర్, భగత్ సింగ్ నగర్, ఇందిరానగర్ కాలనీలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాల వద్ద ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొని మాట్లాడారు.తొమ్మిది రోజుల పాటు నియమ నిష్ఠలతో జరుపుకునే దేవీ నవరాత్రులు అంతా ప్రశాంత వాతావరణంలో మరింత ఐక్యతతో జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద నిర్వాహక కమిటీ తో పాటు, భక్తులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువత సెల్ఫీలు దిగి సందడి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ జెడ్పీటిసి జీడి బిక్షం, మాజీ కౌన్సిలర్లు తాహిర్ పాషా, ఆకుల లవకుశ, బత్తుల జానీ యాదవ్, గాలి సాయికిరణ్ భత్తుల రమేష్ కడారి సతీష్ యాదవ్, శ్రీపాద జానకి రాములు, సారగండ్ల మాణిక్యమ్మ లతోపాటు ఆయా వార్డుల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం పవిత్రతకు కుమారి పూజ ప్రతీక

**ఆడపిల్లలను చులకన భావంతో నెట్టి వేయకూడదు**
**అమ్మవారిని దర్శించుకున్న అనుభూతి కలిగింది**
**కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది**





కాజులూరు, సెప్టెంబర్ 30( శ్రీచక్ర)కుమారి పూజ సనాతన ధర్మం వైభవంలో పవిత్రతకు, స్త్రీ శక్తికి, ప్రతీకగా నిలుస్తోందని తాను చేసిన కార్యక్రమం ద్వారా సాక్షాత్ అమ్మవారినే దర్శించుకున్న అనుభూతిని కలిగించిందని కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు పేర్కొన్నారు.ఈమేరకు దేవి శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా ఆయన చేసిన తొమ్మిది రోజులు ఉపవాస దీక్షను విరమించారు. అనంతరం ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి స్వరూపంగా తొమ్మిది సంవత్సరాల లోపు బాలికలు అందరికీ కుమారి పూజ ద్వారా నవరాత్రుల్లో మహిళలకు, బాలికలకు అపూర్వ గౌరవాన్ని ఇవ్వడం, వారి ఆశీర్వాదాన్ని పొందడం ద్వారా దుఃఖాల నివారణ, జీవిత సాఫల్యం కోసం ఈసనాతన ధర్మాన్ని ప్రజలు అనుసరిస్తారని ఆయన పేర్కొన్నారు. అమ్మవారు 'శక్తి' స్వరూపంగా భావించే బాలికలు మానవ సమాజానికి సందేశాన్ని ఇస్తారని అన్నారు.కుమారి పూజ అనేది బాలికను శుద్ధత, పవిత్రత, దివ్యమైన శక్తి రూపంగా భావించి, ఆమెను ప్రత్యక్షంగా పరాశక్తిగా పూజించే సంప్రదాయ ఆచారంగా అనాదిగా వస్తోందని వీరబాబు అన్నారు.అదేవిదంగా పురాణాలలో చెప్పిన ప్రకారం, దుర్గాదేవి రూపాలలో ఒకటైన కుమారి రూపానికి విశేష ప్రాధాన్యత ఉందని తెలిపారు. పిల్లలకు గుణబల, ఆరోగ్య సిరి, విద్యా, సంపద కోరుతూ తల్లిదండ్రులు, మహిళలు నవరాత్రుల్లో ఈ పూజను నిర్వహిస్తారని వీరబాబు ఈసంధర్భంగా పేర్కొన్నారు.ఆడపిల్లలను చులకన భావంతో నెట్టివేయకూడదు.ఆడపిల్లలను చులకన భావంతో నెట్టి వేయబడ కూడదని సమాజంలో ఆడపిల్లల పట్ల చులకన భావాన్ని సమూలంగా తీసివేయాలని వీరబాబు పేర్కొన్నారు .ఉన్నతంగా పూజింపబడే ఒక మహా శక్తిగా సమాజం మారాలని ఆడబిడ్డలు పూజించాలన్న మహా సంకల్పంతో, నాలుగు సంవత్సరాల క్రితమే ఈ వ్రత దీక్షకు శ్రీకారంచుట్టి నాటినుండి శరనవరాత్రుల్లో తొమ్మిది రోజులు కటిక ఉపవాసం ఉండి, దుర్గాష్టమి రోజున విరమించి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా దుర్గాష్టమి ముందు రోజునే బాలికల ఇంటింటికి వెళ్లి నేరుగా ఆహ్వానించి, ఉదయం బాలికలు వచ్చిన తర్వాత తొమ్మిది మంది బాలికలకు ఆద్యపాధ్యాదులు సమర్పించి, పాదాలకు పసుపు పారాయణం రాసి ఆసనం వేసి పూజాది కైంకర్యాలు సమర్పించి, హారతులు ఇచ్చి వారి ఆశీర్వాదం లోకరక్షణగా అందించే మహత్కార్యంగా భావించి తాను ఈకార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. తర్వాత ఈ 9 మంది బాలికలకు మహా దేవతలకు నైవేద్యంగా షడ్రుసోపేతమైన భోజనం ఏర్పాటు చేసి తాంబూలాలతో సత్కరించిన తర్వాత, సాగనంపే ఘట్టంతో ఈ కార్యక్రమం ముగుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈరోజు జరిగిన కార్యక్రమం అమ్మవారి యధాశక్తిని ప్రత్యక్షంగా పూజించుకునే అవకాశం అని సలాది వీరబాబు దంపతులు ఈసంధర్బంగా తెలియజేసి కార్యక్రమం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమం ప్రతి ఊరూరా వాడవాడలా విరాజమానంగా జరిగేలా చేసి అందరూ మన సనాతన ధర్మ వైభవాన్ని అందిపుచ్చు కోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆరోగ్య శిబిరాన్ని సందర్శించిన బిజేపి శ్రేణులు





రామచంద్రపురం, సెప్టెంబర్ 30( శ్రీచక్ర)ప్రధాని నరేంద్ర మోదీ సేవా పక్షోత్సవాలలో భాగంగా డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం తోటపేట గ్రామంలో నిర్వహించిన స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వైద్య ఆరోగ్య శిబిరాన్ని మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, మండల సేవా పక్వాడ కన్వీనర్ హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,మండల కో కన్వీనర్ తోలేటి సూర్య, జిల్లా కార్యవర్గ సభ్యులు వాడ్రేవు వెంకటరావు ఆధ్వర్యంలో స్థానిక బిజెపి కూటమి నాయకులు సందర్శించారు.సర్పంచ్ చొప్పెల్ల మంగాజీ అధ్యక్షతన జరిగిన సభలో స్థానిక ఎంపీటీసీ నాగసంధ్య వెంకటరమణ,టిడిపి నాయకులు చోడిశెట్టి శివాజీ,నల్లా బుచ్చిరాజు,వాసంశెట్టి నాగరాజు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని,స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబాలు శక్తివంతంగా ఉంటాయనే సదుద్దేశ్యంతో ఈ వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించారని,ఈసందర్భంగా కూటమి ప్రభుత్వానికి, స్థానిక ఎంఎల్ఏ కార్మిక శాఖ మంత్రి వాసంసెట్టి సుభాష్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వైద్య ఆరోగ్య శిబిరాలు విజయవంతం కావడానికి విశేష కృషి చేసిన హెల్త్ సిబ్బందికి కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు.150 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆయుష్ డాక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఎ. ఓ మాధవరపు వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది, కూటి నాయకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. కూటమి నాయకులతో కలిసి ఆత్మనిర్భర్ భారత్ స్వదేశీ సంకల్ప ప్రతిజ్ఞ చేశారు.

# ఐఏఎస్ ల పై మంత్రుల గుర్రు

హైదరాబాద్, సెప్టెంబర్ 30, అంతా మేమే. అమాత్యులైనంత మాత్రాన వాళ్లు చెప్తే వినాలా..వాళ్లకు ఏం తెలుసు. మా డైరెక్షన్స్ ప్రకారమే వాళ్లు నడుచుకోవాలి. ఇది తెలంగాణలోని కొందరు ఐఏఎస్, ఐపీఎస్ ల తీరు అంటూ..సెక్రటేరియట్ లో గుసగుసలు మొదలయ్యాయి. మంత్రుల ఆదేశాలను బ్యూరోక్రాట్స్ పిచ్చ లైట్ తీసుకుంటున్నారట. పైగా మీకేం తెలుసు అన్నట్లుగా నేరుగా మంత్రులతోనే మాట్లాడుతున్నారట. మంత్రులకే సలహాల మాదిరిగా క్లాసులు పీకుతున్నారట కొందరు అధికారులు. మంత్రి అంటే. సీఎం తర్వాత ప్రభుత్వంలో కీలక ర్యాంకున్న నేత. రెండు మూడు శాఖలు మంత్రి పరిధిలోనే ఉంటాయి. మంత్రులుగా వాళ్లకు కొత్త అయినా, పాత వాళ్లు అయినా ఆయా శాఖలకు వారే బాసులు. వారి నిర్ణయాలను అమలు చేయాల్సిన బాధ్యత బ్యూరోక్రాట్స్ ది. ఓఎస్డీలు, పీఎస్‌లు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ..అమాత్యుల ఆర్డర్స్ ప్రకారం నడుచుకోవాల్సిందే. ఎక్కడైనా ఇదే జరుగుతుంటుంది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంతమంది ఐఏఎస్ అధికారులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారట. అసలు మంత్రులకు ఏమీ తెలియదు.. వాళ్లు చెప్పినట్లు తాము పని చేసేది ఏంటన్నట్లు బిహేవ్ చేస్తున్నారట. ఒకవేళ ఫస్ట్ టైమ్ మినిస్టర్స్‌గా ఉన్నవాళ్లకు కొన్ని విషయాలు తెలియకపోయినా..అమాత్యులకు బ్యూరోక్రాట్స్ సలహాలు, సూచనలు ఇవ్వడం కామన్. వారికి అర్థమయ్యేలా ఎక్స్‌ప్లెయిన్ చేయాల్సిన బాధ్యత కూడా సెక్రటరీలదే.కానీ ఈ మధ్య కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే కం మంత్రికి చేదు అనుభవం ఎదురైందట. మంత్రి ఫోన్ చేసిన సందర్భంలో ఓ సీనియర్ ఐఏఎస్ ఫోన్‌లో మాట్లాడిన తీరు ఆ మంత్రి పేషీలో హాట్ టాపిక్‌గా మారింది. మంత్రి అనే హోదాను గౌరవించకుండా, ఆ ఐఏఎస్ ఇష్టానుసారంగా మాట్లాడటంతో మంత్రి ఇబ్బంది పడ్డారని..ఆ సమయంలో అక్కడే ఉన్న కాంగ్రెస్ నేతలు

### సీఎంకు కంప్లయింట్

చర్చించుకుంటున్నారు. ప్రజా సమస్యే కదాని అందరి ముందు స్పీకర్ ఫోన్‌లో మాట్లాడటమే ఆ అమాత్యుని పరువు పోయేలా చేసిందనే టాక్ నడుస్తోంది.ఓ కొత్త మంత్రి శాఖకు చెందిన ఫైల్స్ ఆ శాఖ సెక్రటరీ దగ్గర చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని వెంటనే క్లియర్ చేయాలని చెప్పేందుకు సంబంధిత సెక్రటరీకి మంత్రి ఫోన్ చేశారు. సెక్రటరీ గారు..వెంటనే ఆ ఫైల్స్ క్లియర్ చేసి పంపండి ప్లీజ్ అని గౌరవంగానే కోరారట ఆ మంత్రి గారు. కానీ సెక్రటరీ మాత్రం మంత్రి అనే కనీస మర్యాద కూడా ఇవ్వకుండా ఎడపెడా వాగేశారట. ఏంటీ..మీరు ఎప్పుడు పడితే అప్పుడే ఫోన్ చేస్తారా? ఇలా పదే పదే ఫోన్ చేస్తే ఎలా? నేను పని చేసుకోవద్దా? ఎప్పుడు ఏ ఫైల్ క్లియర్ చేయాలో మాకు తెలుసు అంటూ నోరుపారేసుకున్నారట సదరు అధికారి.కానీ మంత్రి మాత్రం తన సహజ ధోరణిలో సరే సార్. కాస్త త్వరగా క్లియర్ చేయండి అంటూ రిక్వెస్ట్ చేసి ఫోన్ పెట్టేశారట. అయితే ఈ ఫోన్ సంభాషణ సమయంలో ఆ మంత్రి ఫోన్ స్పీకర్ ఆన్ చేసి ఉండటం ఫలితంగా తన అనుచరుల దగ్గర ఆయన ఇబ్బంది పడాల్సి వచ్చిందని చర్చ జరుగుతోంది. పలువురు ఐఏఎస్‌లు ఇలానే దురుసుగా వ్యవహరిస్తూ..మంత్రులకు ఇబ్బందికరంగా మారుతున్నారట.ఇక ఇంకో సీనియర్ మంత్రి సూచించినా, ఆదేశించినా ఆయన శాఖలో పనిచేసే సీనియర్ ఐఏఎస్ అధికారి కూడా ఫైళ్లనూ.. పనులనూ పెడ చెవిన పెడుతున్నారట. ఆ మంత్రి ఇచ్చిన మౌఖిక ఆదేశాలను అసలే పట్టించుకోవడం లేదట. చివరకు తన దగ్గరకు వచ్చే ఫైల్స్‌ను పరిశీలించాలని ఎండార్స్ చేసి పంపినా పక్కన పడేస్తున్నారట సదరు అధికారి. అంతేకాదు మంత్రి చెప్పిన ఫైల్‌కు వీలైనన్ని కొర్రీలు పెడుతూ అటూ ఇటూ తిప్పుతున్నారన్న చర్చ సాగుతోంది .గతంలో అనేక ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేసినా..ఇలాంటి అధికారిని మాత్రం చూడలేదని గొణుక్కుంటున్నారట సదరు అమాత్యులు. ఇక ఓ మహిళా మంత్రికి కూడా ఇలాంటి ఇబ్బందులే ఎదురవుతున్నాయట. ఆ మంత్రి ఇచ్చిన ఆదేశాలను మహిళా సాధికారత కోసం పనిచేసే ఓ ఐఏఎస్ అధికారిణి ఏ మాత్రం పట్టించుకోవడం లేదట. దీంతో సదరు మహిళా మంత్రి ఆ ఐఏఎస్ అధికారిణికి పనులు చెప్పాలంటేనే ఆలోచిస్తున్నారట. ఇలా ముగ్గురు మంత్రులే కాదు..పలువురు మినిస్టర్లు కూడా ఇబ్బందులు ఫేస్ చేస్తున్నారట. తమ శాఖల ఉన్నతాధికారుల తీరును ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.

## విజయ్ కుమార్ మల్హోత్రాకు నివాళు లు అర్పించిన రాష్ట్రపతి ముర్ము



న్యూఢిల్లీ: బీజేపీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీవిజయ్ కుమార్ మల్హోత్రా మృతికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతాపం తెలియజేశారు. మంగళవారం మధ్యాహ్నం రాష్ట్రపతి ముర్ము మల్హోత్రా నివాసానికి వెళ్లి, ఆయన పార్థివదేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. ఆయన భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అంతకుముందు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ కూడా మల్హోత్రా ఇంటికి వెళ్లి నివాళులు అర్పించారు.కాగా 94 ఏండ్ల విజయ్ కుమార్ మల్హోత్రా గత కొంతకాలంగా ఇవాళ ఉదయం ఎంపీగా, రెండుసార్లు ఢిల్లీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీ కోసం మల్హోత్ర చేసిన సేవలను పలువురు గుర్తుచేసుకున్నారు.

## వీడియోలు లీక్ చేస్తానని బెదిరించి..
## 17 లక్షలు వసూల్ చేశాడు



బెంగుళూరు: బెంగుళూరులో ఓ వ్యక్తి ఓ మహిళ నుంచి 17 లక్షలు వసూల్ చేశాడు. ప్రైవేటు వీడియోలను లీక్ చేస్తానని బెదిరించి ఆ మొత్తాన్ని ఆమె వద్ద నుంచి తీసుకున్నట్లు తెలుస్తోంది. పోలీసులు ఈ కేసులో దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని స్వరూప్ గౌడగా గుర్తించారు. అయితే 2022లో ఫేస్‌బుక్ ద్వారా 32 ఏళ్ల మహిళకు, అతనికి పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత వాళు ఫోన్ నెంబర్లు ఇచ్చి పుచ్చుకున్నారు. తరుచుగా కలుసుకున్నారు. తనకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నట్లు చెప్పిన గౌడ కొంత సహాయాన్ని కోరాడు. అతని నమ్మిన ఆ మహిళ ముందుగా 4.42 లక్షలు ఇచ్చింది.కానీ ఆ తర్వాత కూడా పదేపదే డబ్బులు అడగడం మొదలుపెట్టాడతను. ప్రైవేటు వీడియోలను ఆన్‌లైన్‌లో లీక్ చేస్తానని చెప్పి బెదిరించాడు. దీంతో ఆమె భయానికి లోనైన మళ్లీ 12.82 లక్షలు సమర్పించినట్లు తెలిసింది. ఆ డబ్బులు వాపస్ ఇవ్వాలని ఆ మహిళ డిమాండ్ చేయగా, బాధితురాలి ఫోన్ కాల్స్‌కు గౌడ స్పందించలేదు. సున్‌కదకట్టె బస్సు స్టాప్ వద్ద తనను గౌడ కొట్టినట్లు ఆ మహిళ తన ఫిర్యాదులో పేర్కొన్నది.గౌడకు చెందిన సన్నిహితులు ఆ మహిళకు రెండు లక్షల సెటిల్మెంట్ ఆఫర్ చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే కఠినంగా ఉంటుందని హెచ్చరించారు. వేధింపులు, చీటింగ్, బెదిరింపులకు పాల్పడిన నిందితుడిపై చర్యలు తీసుకోవాలని ఆ మహిళ పోలీసుల్ని ఆశ్రయించింది. తన డబ్బును రికవరీ చేసి ఇవ్వాలని కోరింది. గౌడపై పోలీసులు ఫిర్యాదు నమోదు చేసి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# ఎక్కాడో తగ్గాలో... నెగ్గాలో దటీజ్ చంద్రబాబు

విజయవాడ, సెప్టెంబర్ 30, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన నేత. ఆయన పార్టీని గత నాలుగు దశాబ్దాల నుంచి ఒంటిచేత్తో నడిపిస్తున్నారు. నాలుగుసార్లు అధికారంలోకి తేగలిగారు. కూటమితో నెగ్గారని కొందరు విమర్శించవచ్చు కానీ, ఆ కూటమిలోని మిత్ర పక్షాల ఇగోలను సంతృప్తి పరుస్తూ, వారు నొచ్చుకోకుండా నిర్ణయాలు తీసుకుంటూ తాను అనుకున్న పనులు చేసుకుంటూ ముందుకు వెళ్లే నేతల్లో చంద్రబాబు నాయుడు ముందుంటారు. ఎందుకంటే చంద్రబాబు నాయుడుకు రాజకీయాలు ఎలా ఉంటాయో తెలుసు. తమ బలం.. ఎదుటి వారి బలహీనత.. ప్రత్యర్థికి అందిపుచ్చుకునే అవకాశం ఇవ్వకపోడం వంటి వాటిల్లో చంద్రబాబును మించిన నాయకుడు మరొకరు ఉండరు. నిజానికి ఎన్నడూ లేనిది కూటమి ప్రభుత్వానికి అధినేతగా ఉన్న చంద్రబాబు నాయుడు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తన పరిధిలో ఉన్నంత వరకూ కూటమిలోని మిత్ర పక్షాలకు తగిన గౌరవంతో పాటు వారికి అవసరమైన అన్ని రకాలుగా పదవులు ఇవ్వడంలో చంద్రబాబు నాయుడు వెనకాడరు. కేంద్ర ప్రభుత్వంలో అధికారాన్ని పంచుకున్నా మోదీని ఇబ్బంది పెట్టకుండా తన మద్దతు అవసరం అని తెలిసినప్పటికీ కేవలం రెండు కేంద్ర మంత్రి పదవులతోనే సరిపెట్టుకున్న చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి అసవరమైన నిధులను, ప్రాజెక్టులను తేవడంలో కొంత సక్సెస్ అయ్యారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో జరగాలంటే కేంద్రంతో కయ్యం కంటే స్నేహం మంచిదని భావించి గొంతెమ్మ కోరికలకు పోకుండా తగ్గి ఉ ంటూ అన్నీ తెచ్చుకుంటున్నారు. తాజాగా అసెంబ్లీలో జరిగిన పరిణామాలకు చంద్రబాబు నాయుడు బాధ్యుడు కారు. బొండా ఉమామహేశ్వరరావు కానీ, నందమూరి బాలకృష్ణ కానీ చేసిన వ్యాఖ్యలు కూటమిలోని మిత్రపక్షాలను ఇబ్బందిపెట్టే విధంగా ఉన్నాయి. అందుకే చంద్రబాబు నాయుడు తానే నడుంబిగించారు. నిన్న మధ్యాహ్నం మూడు గంటలకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇంటికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లారు. వైరల్ ఫీవర్ బాధపడుతూ హైదరాబాద్ లోని తన నివాసంలో ఉన్న పవన్ కల్యాణ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరామర్శించారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, నందమూరి బాలకృష్ణ చిరంజీవి పై చేసిన కామెంట్స్ పై కూడా ఆయన వివరణ ఇచ్చినట్లు తెలిసింది. పవన్ కల్యాణ్ మనసు నొచ్చుకోకుండా చంద్రబాబు తగ్గి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఏడు పదులు



దాటిన వయసులో ఆయన తనవద్దకు రావడంతో పవన్ కల్యాణ్ కూడా కూల్ అయినట్లు తెలిసింది. దటీజ్ చంద్రబాబు.రికార్డుల నుంచి తొలగింపు హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తాను చేసిన వ్యాఖ్యలను సాధారణ కామెంట్స్ గానే తీసుకున్నారు. పైగా తాను అన్నదాంట్లో తప్పేముందని ప్రశ్నించినట్లు తెలిసింది. తాను ఉన్న మాటలే మాట్లాడానని, అక్కడ జరిగిన విషయాన్ని కొందరు సభ్యులు సభతో పాటు ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంటే తాను ఉండబట్టలేక నిజం చెప్పాల్సి వస్తుందని టీడీపీ నాయకత్వం ముందు తన వాదనను వినిపించినట్లు సమాచారం. వాస్తవానికిశాసనసభలో బాలయ్యచేతనే తాను చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నం చేశారని తెలిసింది. అయితే అందుకు బాలకృష్ణ అంగీకరించలేదని పార్టీ నేతలు ఆఫ్ ది రికార్డుగా చెబుతున్నారు.అందుకే ఇక కామినేని శ్రీనివాస్ చేత శాసనసభలో జీరో అవర్ లో ఇటీవల తన సభలో ప్రస్తావించిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిప్యూటీ స్పీకర్ ను కోరారు. తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి కనుక ఆ వ్యాఖ్యల సందర్భంగా జరిగిన వ్యాఖ్యలను రికార్డులనుంచి తొలగించాలని టీడీపీ నాయకత్వం కామినేని శ్రీనివాస్ చేత చెప్పించినట్లు తెలిసింది. దీంతో కామినేని శ్రీనివాస్ విజ్ఞప్తితో సభలో చేసిన వ్యాఖ్యలు రికార్డుల నుంచి తొలగించారు. మొత్తం సినీరంగంపై చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీ రికార్డుల నుంచి తొలగించారు. రికార్డుల నుంచి సినీరంగంపై వ్యాఖ్యల తొలగింపును జనసేన పార్టీ కూడా స్వాగతించడం విశేషం. అంటే బాలకృష్ణ చిరంజీవిపై చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించారు. మరొకవైపు సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి కూడా నందమూరి బాలకృష్ణ ఎవరినీ అవమానించలేదని అన్నారు. గత ప్రభుత్వంలో నలిగిన ప్రతి సినిమా వాడి కోసం ఆయన గళమెత్తారన్నారు. ఆ ఆవేశం ఎవరిమీద కాదు.. టాలీవుడ్ గౌరవం కోసమేనని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి బాలకృష్ణను వెనకేసుకొచ్చే ప్రయత్నం చేశారు. అయితే బాలకృష్ణ వ్యాఖ్యలు అప్పటికే రాజకీయ దుమారం కావడంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటనచేయాల్సి వచ్చింది. కూటమి ప్రభుత్వం ఒక టీమ్ అని, టీమ్‌లో ఏ ఒక్కరు తప్పు చేసినా చాలా నష్టం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యేలు పర్సనల్ అజెండాలు పెట్టుకుని మాట్లాడితే మన లక్ష్యానికి విఘాతం కలుగుతుందని అన్నారు. నందమూరి బాలకృష్ణ తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోబోనని చెప్పడంతోనే కామినేనిని సహకారంతో ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించారు. తాను కూడా సభలో అందరితో పాటు బాలకృష్ణకు కూడా పరోక్షంగా వార్నింగ్ ఇచ్చినట్లయిందని అంటున్నారు.

# పేర్ని నానికి నో ఆప్షన్...



విజయవాడ, సెప్టెంబర్ 30, మాజీ మంత్రి పేర్ని నాని విషయంలో జగన్ తిరిగి తన నిర్ణయం మార్చుకున్నారని తెలిసింది. గత ఎన్నికల్లో పేర్ని నాని ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో మళ్లీ పేర్నినాని పోటీ చేయాలని జగన్ ఆదేశించినట్లు తెలిసింది. గత ఎన్నికల్లో పేర్ని నానికి బదులు ఆయన కుమారుడు పేర్నిసాయి కృష్ణమూర్తి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తిరిగి 2029 ఎన్నికల్లో పేర్ని నానిని పోటీ చేయాలని ఇటీవల పేర్నినానికి గట్టిగా జగన్ చెప్పినట్లు తెలిసింది. పేర్నినాని కొంత తటపటాయించినా వచ్చే ఎన్నికలు కీలకమని, ఈసారి మాత్రం మీరే పోటీ చేయాలంటూ పేర్ని నానిని ఉద్దేశించి కొంత గట్టిగానే చెప్పినట్లు సమాచారం. దీంతో అందుకు పేర్ని నాని కూడా అంగీకరించినట్లు తెలిసింది. పేర్ని నాని తండ్రి పేర్ని కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉండేవారు. ఆయన తదనంతరం రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకున్న పేర్ని నాని కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా మచిలీపట్నం నియోజకవర్గం నుంచి పోటీ చేసిన పేర్ని నాని విజయం సాధించారు. అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం జగన్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి జగన్ వెంటే ఉన్నారు. పేర్ని నాని 2014 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర చేతిలో వైసీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019 ఎన్నికల్లో తిరిగి పేర్ని నాని వైసీపీ నుంచి గెలిచారు. కొల్లు రవీంద్రను ఓడించారు. తర్వాత పేర్ని నాని జగన్ మంత్రివర్గంలో సినిమాటోగ్రఫీ మంత్రిగా పనిచేశారు పేర్నినాని మంచి వాగ్దాటి ఉన్న నేతగా పార్టీలో పేరుపొందారు. కాపు సామాజికవర్గానికి చెందిన పేర్ని నాని తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగించడానికి రాజకీయాల్లోకి వచ్చారంటారు. ఆయన తన మాటలతో 2024లో తన కుమారుడు మచిలీపట్నంలో ఓటమి పాలయిన తర్వాత రాష్ట్రంలోనూ వైసీపీ అధికారం కోల్పోయిన పిదప పార్టీకి మౌత్ పీస్ గా తయారయ్యారు. అంశం ఏదైనా పేర్ని నాని మాట్లాడే మాటల్లో ఖచ్చితత్వం ఉంటుందని అంటారు. ఆయన తన వాగ్దాటితో అధికార పక్షంపై విరుచుకుపడతారు. ప్రధానంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ పైనా, చంద్రబాబుపైనా విమర్శలు చేస్తూ పార్టీ క్యాడర్ లో పేరు తెచ్చుకున్నారు. అందుకే జగన్ వచ్చే ఎన్నికల్లో తనకు అండగా ఉండేదుకు పోటీ చేయాల్సిందేనని ఖచ్చితంగా చెప్పడంతో పేర్ని నాని కూడా అందుకు అంగీకరించినట్లు చెబుతున్నారు. సో.. వచ్చే ఎన్నికల్లో పేర్ని నాని పోటీ

# డిజిటల్ బుక్ లో వైసీపీపైనే ఫిర్యాదులు

గుంటూరు, సెప్టెంబర్ 30, తెలుగుదేశం పార్టీ తమ నేతలు, కార్యకర్తలపై జరిగిన దాడులను ఎదుర్కొనేందుకు రెడ్ బుక్ తీసుకొచ్చింది. అందులో అన్నీ రాసుకుని వడ్డీతో సహా బాకీ తీర్చేస్తామని మంత్రి నారా లోకేష్ గత ఎన్నికల సమయంలో పలుమార్లు చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇటీవల వైసీపీ డిజిటల్ బుక్ యాప్ తీసుకొచ్చింది. వైసీపీ నేతలు, కార్యకర్తలు, మద్దతుదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, వేధింపులను ఇందులో నమోదు చేయాలని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల వైసీపీ డిజిటల్ బుక్ యాప్ లాంచ్ చేయడం తెలిసిందే.ఏపీ మాజీ మంత్రి విడదల రజనీకి వైసీపీ డిజిటల్ బుక్‌లో షాక్ తగిలింది. చిలకలూరిపేటలోని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం ఆదివారం నాడు వైసీపీ డిజిటల్ బుక్ యాప్ ద్వారా విడదల రజినిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రావు సుబ్రహ్మణ్యం మీడియాతో మాట్లాడుతూ, '2022లో పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని నవతరం పార్టీ ఆఫీసుతో పాటు, నా ఇల్లు, కారుపై మాజీ మంత్రి విడదల రజినీ దాడి చేయించారు. ఈ ఘటనపై తగిన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డికి వైసీపీ డిజిటల్ బుక్ యాప్ ద్వారా ఫిర్యాదు చేశానని' వివరించారు.డిజిటల్ బుక్ యాప్ ద్వారా ఫిర్యాదు అనంతరం వచ్చిన టికెట్‌ను చూపించారు. తనకు కనుక జగన్ న్యాయం చేస్తే.. వైసీపీ నేతలు, కార్యకర్తలకు ఈ డిజిటల్ బుక్ యాప్ ద్వారా న్యాయం అందుతుందని నమ్మకం కలుగుతుందన్నారు రావు సుబ్రహ్మణ్యం. ఇందులో ఫిర్యాదు చేస్తే న్యాయం జరుగుతుందని అందరికీ దీనిపై నమ్మకం కలుగుతుందని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించారు.వాస్తవానికి మాజీ మంత్రి విడదల రజిని చిలకలూరిపేటలోని తన ఇంటి వద్ద, వైసీపీ నాయకులు, శ్రేణులతో కలిసి వైసీపీ డిజిటల్ బుక్ యాప్‌ను ఆవిష్కరించడం తెలిసిందే. ఇప్పుడు ఆమె మీద నియోజకవర్గం నుంచి ఫిర్యాదు రావడంతో వైసీపీ శ్రేణులు కంగుతిన్నాయి. దీనిపై వైసీపీ అధిష్టానం ఏం చర్యలు తీసుకుంటుందా అనేది ఉత్కంఠ రేపుతోంది.ఈ సందర్భంగా విడదల రజిని మాట్లాడుతూ?.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు ఎదుర్కొంటున్న అన్యాయం, వేధింపులు, కక్షలు, తప్పుడు కేసులు వీటికి ఒక సమాధానం, సాక్ష్యం కావాలి అని పార్టీ అధినేత వైఎస్ జగన్ జూఖీఅఖ డిజిటల్ బుక్ ప్రారంభించారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో వైసీపీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న అన్యాయాలకు సమాధానం ఈ డిజిటల్ బుక్ ద్వారా దొరుకుతుందన్నారు. ఈ డిజిటల్ బుక్ వైసీపీ కార్యకర్తలకి జగనన్న ఇస్తున్న భరోసా, అభయం అని పేర్కొన్నారు.

# తిరుమలలో మరో వివాదం

## అన్నను ఇరికిస్తున్న షర్మిల

విజయవాడ, సెప్టెంబర్ 30, షర్మిల మరోసారి తేనె తుట్టను కదిపారు. కూటమిని నిలదీసే క్రమంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ చర్యలను బయటపెట్టారు. రెండు రోజుల కిందట తిరుమలను సందర్శించారు ఏపీ సీఎం చంద్రబాబు. రాష్ట్రవ్యాప్తంగా టీటీడీ తరపున 5 వేల ఆలయాలు నిర్మిస్తామని ప్రకటించారు. దళిత వాడలతో పాటు ఎస్సీ కాలనీలో వాటిని నిర్మించడం ద్వారా సనాతన ధర్మంతో పాటు హిందూ సాంప్రదాయాలను విస్తరిస్తామని చెప్పుకొచ్చారు. దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు పిసిసి అధ్యక్షురాలు షర్మిల. దళిత వాడల్లో గుడులు కట్టడం ఏంటని నిలదీసినంత పని చేశారు. వాటిని రాష్ట్ర అభివృద్ధి కోసం ఖర్చు చేయవచ్చు కదా అని సలహా ఇచ్చారు. ఎట్టి



పరిస్థితుల్లో దీనిని అడ్డుకుంటామని హెచ్చరించారు. దీనిపై హిందూ ధార్మిక సంఘాలు, హిందుత్వవాదులు, స్వామీజీలు మండిపడుతున్నారు. షర్మిల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో జరిగిన పరిణామాలను గుర్తు చేస్తున్నారు.తిరుమల తిరుపతి దేవస్థానం అనేది ఒక హిందూ ధార్మిక సంస్థ. ప్రపంచవ్యాప్తంగా ఉండే హిందువులు, శ్రీవారి భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. టీటీడీకి ప్రతి ఏటా వేలకోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుంది. అదే సొమ్ముతో టీటీడీ ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ముఖ్యంగా దేవాలయాల నిర్వహణ, ఆసుపత్రుల ఏర్పాటు, సత్రాల నిర్మాణం వంటివి చేపడుతూ వస్తోంది. అందులో భాగంగానే దళితవాడలు, ఎస్సీ కాలనీల్లో ఆలయాలు నిర్మిస్తామని చెప్పారు ఏపీ సీఎం చంద్రబాబు. కానీ దానిని తప్పుపట్టారు. అదంతా ప్రభుత్వ సొమ్ముగా చెప్పుకొచ్చారు. సెక్యులరిజం ప్రభుత్వం నడుస్తోందని తీవ్ర పదజాలం వాడారు.అయితే ఇప్పుడు షర్మిలపై హిందుత్వవాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైసిపి హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 25 వేల చర్చిలు ప్రభుత్వ స్థలాల్లో నిర్మితమయ్యాయని ఆరోపిస్తున్నారు. వైసీపీ హయాంలో అన్యమత ప్రచారం పతాక స్థాయికి చేరిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. చర్చిలతో పాటు ముస్లిం ప్రార్థనలయాలకు భారీ ఎత్తున నిధులు కేటాయించడాన్ని కూడా ప్రస్తావిస్తున్నారు. అటువంటి కుటుంబం నుంచి వచ్చిన షర్మిల తీరు అలానే ఉంటుందని మండిపడుతున్నారు. అక్కడితో ఆగడం లేదు. ఆస్తి వివాదం నేపథ్యంలోనే అన్నను విభేదించారని.. బయటకు వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరారని.. ఇద్దరూ సంపాదించిన ఆస్తులు లక్షల కోట్లలో ఉంటాయని.. వాటిని రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించవచ్చు కదా? పేద ప్రజలకు ఉపయోగించవచ్చు కదా? అని డిమాండ్ చేస్తున్నారు. షర్మిల తాను వివాదం చేయడమే కాక.. అదే వివాదంలో తన సోదరుడు జగన్మోహన్ రెడ్డిని సైతం తెస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయి. తద్వారా గత ప్రభుత్వ హయాంలో అన్యమత ప్రచారం, ప్రాధాన్యత ఎక్కువైందని చెప్పించే ప్రయత్నమా? అన్న అనుమానాలకు కూడా ఉన్నాయి. ఎందుకంటే ఇప్పటికీ జగన్మోహన్ రెడ్డి పై అదే ఆగ్రహాన్ని కొనసాగిస్తున్నారు షర్మిల. ఇప్పుడు హిందూ దేవాలయాలపై వ్యాఖ్యానించడం ద్వారా.. జగన్ చర్యలను గుర్తు చేసేలా ఆమె వ్యవహరిస్తున్నారని విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# ఏపీలో 18 నగరవనాలు

అనంతపురం, సెప్టెంబర్ 30,ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ కేంద్రానికి కీలక ప్రతిపాదన చేసింది. రాష్ట్రంలో కొత్తగా 18 నగర వనాలను ఏర్పాటు చేయాలని కోరింది. అన్ని నియోజకవర్గాల్లో నగర వనాలు ఉండాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యం దిశగా ఇప్పటికే పనులు జరిగాయి. ఇప్పటివరకు 54 నియోజకవర్గాల పరిధిలో 61 పార్కులకు అనుమతి లభించింది. వీటిలో 18 పార్కులను ఇప్పటికే ప్రజల కోసం ప్రారంభించారు. మరో 10 పార్కులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. మిగిలిన 33 చోట్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. కేంద్రం ఆమోదం తెలిపిన వెంటనే 11 జిల్లాల పరిధిలోని 14 నియోజకవర్గాల్లో ఈ పార్కులను ఏర్పాటు చేస్తారు. ఇది రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచే పెద్ద ప్రణాళికలో భాగమని చెబుతున్నారు అధికారులు.ఇప్పటివరకు మంజూరైన వాటికి అదనంగా, ఇప్పుడు మరో 18 నగర వనాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. ఈ కొత్త పార్కులను శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, నెల్లూరు, తిరుపతి, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప జిల్లాల్లో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటి వరకు అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, కాకినాడ, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల్లో ఒక్క నగరవనం కూడా ఏర్పాటు కాలేదు.మాచర్ల ప్రజలుఈ జిల్లాల్లో నగర వనాల కోసం అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రతిపాదనలపై కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు ప్రతిపాదనలు పంపాలని ఇటీవల అటవీశాఖ ఆయా జిల్లాల కలెక్టర్లను కోరింది. బాపట్ల, బాపట్ల జిల్లా చీరాల, శ్రీసత్యసాయి జిల్లా కల్యాణదుర్గం, చిత్తూరు జిల్లా కుప్పం, గజరామం, అనంతపురం, కడప జిల్లా బద్వేల్, కర్నూలు జిల్లా ఆదోని పట్టణం, కర్నూలు జిల్లా డోన్, శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ, శ్రీ సత్యసాయి ఎకోపార్కులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ పార్కుల ద్వారా వాతావరణ కాలుష్యానికి చెక్ పెట్టొచ్చంటున్నారు అధికారులు. అందుకే ప్రభుత్వం ఈ నగర వనాలపై ఫోకస్ పెట్టింది. కేంద్రం సహకారంతో ప్రతి నియోజకర్గంలో ఈ పార్క్‌లను ఏర్పాటు చేసేలా ప్లాన్ చేసింది.

# సహాయ నిరాకరణలో సచివాలయ ఉద్యోగులు

ఒంగోలు, సెప్టెంబర్ 30, ఏపీలో ఉద్యోగుల సంక్షేమం కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదా? వార్డు-గ్రామ సచివాలయ ఉద్యోగులు పోరుబాటకు రెడీ అవుతున్నారా? దీని వెనుక అసలేం జరిగింది? వారి సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడమే కారణమా? అక్టోబర్ ఒకటిన పింఛన్లు పంపిణీకి దూరంగా ఉండాలని ఉద్యోగులు డిసైడ్ అయ్యారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఏపీలో ఏడాదిగా సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయంటే అందుకు కారణం వార్డు-గ్రామ సచివాలయ ఉద్యోగులు. ఇప్పుడు ఆ ఉద్యోగులు పోరుబాటకు సిద్ధమయ్యారు. ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు రెడీ అయ్యారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు జేఏసీగా ఏర్పడ్డారు. అంచెలంచెలుగా కార్యాచరణను మొదలుపెడుతున్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆ ఉద్యోగులు పోరుబాటకు సిద్ధమయ్యారు. ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోనున్నారు. తాజాగా అందుకున్న సమచారం మేరకు చాలా జిల్లాల్లో ఉద్యోగులు వాట్సాప్ గ్రూపుల నుంచి ఎగ్జిట్ అయినట్టు తెలుస్తోంది. ఒకవిధంగా చెప్పాలంటే ఇదొక సహాయ నిరాకరణగా చెబుతున్నారు. ప్రస్తుతం గ్రామ-వార్డు సచివాలయం కేంద్రంగా సుమారు 13 శాఖలకు సంబంధించిన పని చేస్తున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చిన నుంచి ఇప్పటివరకు పైస్థాయి అధికారులు మెల్ల మెల్లగా ఆ ఉద్యోగులపై పని భారం పెంచే ప్రయత్నం చేశారు.. చేస్తున్నారు కూడా. కేవలం మాతృ శాఖ పనులు కాకుండా డోర్ టూ డోర్ సర్వేలు చేయిస్తున్నారుసర్వేల పేరుతో ప్రతీ ఇంటికి వారానికి రెండుమూడు సార్లు వెళ్తున్నట్లు చెబుతున్నారు. దీనివల్ల చాలామంది ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు చెబుతున్నారు. పింఛన్ల పంపిణీ వ్యవహారం కత్తి మీద సాముగా మారింది. ఉదయం ఏడు గంటలకు పింఛన్ల పంపిణీ అయితే తెల్లవారుజాము నుంచే పైస్థాయి అధికారులు ఫోన్లు చేసి ఫీల్డ్‌లో ఉన్నారా? లేరా అంటూ వేధించడం మొదలుపెడుతున్నారని చెబుతున్నారు. నెట్ సదుపాయాలు లేని ప్రాంతాల్లో తమకు తెలీదు.. ఏదో ఒకటి చేయాలంటూ ఉద్యోగులపై పైస్థాయి అధికారులు ఒత్తిడి చేస్తున్నారట. పింఛన్ల పంపిణీ పూర్తి కాగానే, ఆఫీసుకొచ్చి పెండింగ్‌లో ఉన్న పనులు చేయాలని ఒత్తిడి చేస్తున్నట్లు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. పంచాయతీ సెక్రటరీల నుంచి ఎంపిడిఓలు, ఆ తర్వాత అన్ని శాఖల అధికారుల అజమాయిషీ కొనసాగడంపై తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. ఇతర శాఖల అదనపు పనులు తప్పించాలని చాన్నాళ్లుగా వేడుకుంటున్నారు. అలాగే తమకు ఇచ్చే వేతనాలు మాతృ సంస్థ చెల్లించేలా పలు డిమాండ్లతో రాష్ట్ర స్థాయిలో కార్యాచరణ రెడీ చేశారు. ఈ నేపథ్యంలో దశలవారీగా ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారట. ఈనెల 29 అంటే సోమవారం లోపు చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. లేకుంటే అక్టోబర్ ఒకటిన సామాజిక పింఛన్లను పంపిణీ చేయబోమని ఇప్పటికే ఆ ఉద్యోగుల జేఏసీ నోటీసు ఇచ్చింది. అంతేకాదు కొన్ని జిల్లాల్లో సిబ్బంది ఇప్పటికే తమ నిరసన వ్యక్తం చేస్తూ అధికారిక వాట్సాప్ గ్రూప్ నుంచి ఎగ్జిట్ అవుతున్నారు. ఈ లెక్కన అక్టోబరు ఒకటిన పింఛన్ల మాటేంటన్నది అసలు ప్రశ్న. దీనిపై ప్రభుత్వం జోక్యం చేసుకోకుండే ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవని అంటున్నారు

# పొంచి ఉన్న సునామీ ముప్పు

కాకినాడ, సెప్టెంబర్ 30 మనదేశంలో గుజరాత్ తర్వాత అతిపెద్ద తీరరేఖ కలిగిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కు పేరుంది. ఆంధ్రప్రదేశ్లో తూర్పు, పశ్చిమ గోదావరి, నెల్లూరు, గుంటూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలు సముద్రానికి దగ్గరగా ఉంటాయి. ఈ ప్రాంతాలలో సముద్ర రవాణా జరుగుతూ ఉ ంటుంది. అయితే ఈ ప్రాంతాలలో వర్షాలు కురిసినప్పుడు.. సముద్రంలో ఆటుపోట్లు ఏర్పడినప్పుడు సముద్రపు నీరు ముందుకు వస్తుంది. అలల తాకిడి కూడా అధికంగా ఉంటుంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లిలో వర్షాకాలం సముద్రపు ఎగపోటు అధికంగా ఉంటుంది. అలలు ఉ ప్పొంగుతాయి. ఇక్కడ వర్షాకాలంలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంటుంది. నీరు తీవ్రంగా రావడం వల్ల తీర ప్రాంతం నిత్యం కోతకు గురవుతూ ఉ ంటుంది.ఈసారి వర్షాకాలంలో అంతర్వేది ప్రాంతంలో పరిస్థితి భిన్నంగా ఉంది. నిత్యం ఈ ప్రాంతంలో సముద్రం అలలతో ఉప్పొంగుతూ ఉంటుంది. కానీ ఈసారి మాత్రం 500 మీటర్ల దూరం వెనక్కి వెళ్లిపోయింది. అంతేకాదు తీర ప్రాంతం కూడా మోకాళ్ల లోతు ఒండ్రు మట్టితో నిండిపోయింది. గతంలో ఎన్నడు కూడా ఇలా చూడలేదని గ్రామస్తులు అంటున్నారు. గతంలో సముద్రం ఇలా వెనక్కి వెళ్లినప్పటికీ సముద్ర మేటల వల్ల అలా జరిగి ఉండేదని.. ఇప్పుడు భయంగా ఉంటుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 500 మీటర్ల దూరం వెనక్కి వెళ్లిపోయిన సముద్రం ఏ క్షణమైన సరే ముందుకు రావచ్చని.. నష్టాన్ని కలగజేయవచ్చని ఇక్కడి మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




# భారత్ చేతిలో ఘోర పరాజయం.. పీసీబీ చైర్మన్ నఖ్వీపై తీవ్ర విమర్శలు.. తొలగించాలని డిమాండ్..!





యూఏఈ వేదికగా జరిగిన ఆసియా కప్‌లో భారత జట్టు చేతిలో పాకిస్తాన్ ఘోర పరాజయం పాలైంది. టోర్నీలో వరుసగా మూడు మ్యాచుల్లో ఓడిపోయింది. ఆ తర్వాత పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ చేతిలో పాక్ ఓడిపోగా.. భారత క్రికెటర్లు నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకునేందుకు నిరాకరించారు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడిగా నఖ్వీకి ఇబ్బందులు తప్పలేదు. అయితే, ఓటమి తర్వాత సోషల్ మీడియా వేదికగా అభిమానులు నఖ్వీని వెంటనే బోర్డు చైర్మన్ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.ప్రతిభావంతులైన ఆటగాళ్లను మాత్రమే జట్టులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాక్‌కు చెందిన పీటీఐ పార్టీ సీనియర్ నేత మూనిస్ ఎలాహి సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. ప్రధాని షాబాజ్ షరీఫ్‌కు ధైర్యం ఉంటే మొహ్సిన్ నఖ్వీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యక్తి తక్కువ సమయంలో పాక్ క్రికెట్‌ను పూర్తిగా నాశనం చేశాడని ఆరపించారు. నఖ్వీ నిర్ణయాలు జట్టును బలహీనంగా మార్చాయని.. ఆయనను తక్షణమే తొలగించాలన్నారు. సింధ్ మాజీ గవర్నర్ మొహమ్మద్ జుబైర్ సైతం నఖ్వీని లక్ష్యంగా చేసుకున్నారు. పాకిస్తాన్ అత్యుత్తమ ఆటగాళ్లను నఖ్వీ జట్టు నుంచి తొలగించారని ఆరోపించారు. పాకిస్తాన్ అత్యుత్తమ బ్యాట్స్‌మన్ బాబర్ ఆజం, వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ మొహమ్మద్ రిజ్వాన్‌లను నఖ్వీ జట్టు నుంచి తప్పించారని.. వారి స్థానంలో సల్మాన్ ఆఘా, హారిస్ వంటి ఆటగాళ్లను ఎంపిక చేశారని.. ఈ నిర్ణయం పాకిస్తాన్ బ్యాటింగ్ లైనప్‌ను పూర్తిగా ఛిన్నాభిన్నం చేసిందని జుబైర్ ఆరోపించారు.జైలు శిక్ష అనుభవిస్తున్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కూడా నఖ్వీని ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌తో పోల్చారు. ఆర్మీ చీఫ్ దేశానికి చేస్తున్నట్లుగానే మొహ్సిన్ నఖ్వీ పాకిస్తాన్ క్రికెట్‌కు కూడా చేస్తున్నాడని విమర్శించారు. భారత ఆటగాళ్లు నఖ్వీతో కరచాలనం చేయడానికి, ట్రోఫీని తీసుకునేందుకు నిరాకరించడం ఒక హెచ్చరిక అని జర్నలిస్ట్ ఉమర్ దరాజ్ గొందాల్ పేర్కొన్నారు. హాకీ తరహాలోనే పాకిస్తాన్‌లో క్రికెట్ పతనమైందని.. నఖ్వీని బిగ్ బాస్‌కి ఇష్టమైన వ్యక్తి కాబట్టి ఆయనను పీసీబీ చైర్మన్‌గా నియమించారని.. రాజకీయ నియామకాలు ముగిసే వరకు, పాకిస్తాన్ క్రికెట్ మెరుగుపడదంటూ వ్యాఖ్యానించారు.

# పాకిస్తాన్ క్రికెటర్లకు షాక్ ఇచ్చిన పీసీబీ.. విదేశీ లీగ్‌లో ఆడకుండా ఔూఅ'బ సస్పెండ్..!

ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ చేతిలో ఓటమి తర్వాత పాకిస్తాన్ ఆటగాళ్లకు పీసీబీ షాక్ ఇచ్చింది. ఆటగాళ్లకు ఇచ్చిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లను సస్పెండ్ చేసింది. దాంతో జాతీయ ఆటగాళ్లు ఇకపై ఏ విదేశీ టీ20 లీగ్, ఫ్రాంచైజీ తరఫున ఆడేందుకు అనుమతి ఉండదు. పీసీబీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సయ్యద్ సమీర్ అహ్మద్ ఆటగాళ్లు విదేశీ లీగ్‌లకు బదులుగా దేశీయ క్రికెట్, అంతర్జాతీయ మ్యాచ్‌లపై దృష్టి పెట్టాలని సూచించారు. పీసీబీ నిర్ణయంతో పాకిస్తాన్ అగ్రశ్రేణి క్రికెటర్లను ప్రభావితం చేస్తుంది. ఈ సంవత్సరం ఆస్ట్రేలియా బిగ్ బాష్ లీగ్ లో బాబర్ ఆజం, షాహీన్ షా అఫ్రిది, మహ్మద్ రిజ్వాన్, ఫహీమ్ అష్రఫ్, షాదాబ్ ఖాన్ పాల్గొనాల్సి ఉంది. హరిస్ రౌఫ్‌తో పాటు ఇతర ఆటగాళ్లు ఐఎల్ టీ20 లీగ్‌లో పాల్గొనాల్సి ఉంది.అయితే, ఎన్‌వోసీలను సస్పెన్షన్‌కు కారణాలను పీబీసీ వెల్లడించలేదని.. ఆసియా కప్‌లో జట్టు పేలవ ప్రదర్శనతో బోర్డు తక్షణ ప్రతిచర్యలు తీసుకున్నట్లుగా క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. పాక్ మీడియా సైతం ఇదే విషయాన్ని వెల్లడించింది. పాకిస్తాన్-భారత్ మధ్య జరిగిన ఆసియా కప్‌లో ఫైనల్‌లో భారత్ విజయం సాధించింది. మరో రెండు బంతులు ఉండగానే టీమిండియా లక్ష్యాన్ని ఛేదించి.. ఐదు వికెట్ల తేడాతో పాక్‌ను ఓడించింది. కుల్దీప్ యాదవ్ పాక్ బ్యాటింగ్‌ను కుప్పకూల్చగా.. తిలక్ వర్మ (69నాటౌట్), శివమ్ దూబే (33) భారత్‌ను విజయం వైపు నడిపించారు. భారత్ వరుసగా రెండోసారి ఆసియా కప్‌ను నెగ్గింది. యూఏఈ వేదికగా జరిగిన ఆసియా కప్‌లో భారత్ వరుసగా మూడుసార్లు పాకిస్తాన్‌ను ఓడించింది.ఆసియా కప్‌లో ఓటమి తర్వాత పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా, ఫహీమ్ అష్రఫ్, హసన్ అలీతో సహా మితగా ఆటగాళ్లు లాహోర్‌కు చేరారు. ఆసియా కప్‌లో ఓటమి తర్వాత పీసీబీ అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. పీసీబీ నిర్ణయం డొమెస్టిక్ క్రికెట్, జాతీయ జట్టుకు ప్రాధాన్యతలో మార్పులను సూచిస్తుందని క్రికెట్ నిపుణులు పేర్కొంటున్నారు. పాకిస్తాన్‌లో ఫ్రాంచైజీ క్రికెట్ ఆటగాళ్లకు ఒక ప్రధాన అవకాశం. అయితే, ఆశ్చర్యకరంగా భారత్‌తో ఓటమి తర్వాత ప్రతిసారీ ఇలాంటి వార్తలు వెలుగులోకి రావడం ఆశ్చర్యకరంగా ఉన్నది. అయినప్పటికీ పాకిస్తాన్ క్రికెట్ మౌలిక సదుపాయాల్లో ఎలాంటి మెరుగు కనిపించడం లేదని క్రికెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు.జట్టు పరిస్థితి దిగజారుతూనే ఉందని.. పలుసార్లు పీసీబీ చైర్మన్.. కొన్నిసార్లు కెప్టెన్, మరికొన్ని సార్లు కోచ్‌లను భర్తీ చేస్తారని.. ఆటగాళ్లపై విశ్వాసం చూపించడానికి బదులుగా వేటు వేస్తారంటూ విమర్శలు వస్తున్నాయి. అయితే, ఎన్‌వోసీలను రద్దు చేసిన నేపథ్యంలో ఆటగాళ్లు తిరుగుబాటు చేస్తారా? లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ఇంతకు ముందు సైతం ఇలాంటి పరిస్థితే ఎదురైంది. పాకిస్తాన్ ఆటగాళ్లు తిరుగుబాటు చేయడంతో పీసీబీ దిగివచ్చింది. సస్పెన్షన్ ముఖ్యంగా పరిమిత అవకాశాలున్న తమ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లాలని చూస్తున్న యువ, ప్రతిభావంతులైన ఆటగాళ్లను ప్రభావితం చేస్తుందని పేర్కొంటున్నారు.



# వరల్డ్ కప్ తొలి మ్యాచ్‌కు వర్షం అంతరాయం.. టీమిండియా స్కోర్..?



మహిళల వన్డే వరల్డ్ కప్ తొలి మ్యాచ్‌కు వరుణుడు ఆటంకం కలిగించాడు. గువాహటి వేదికగా ఆతిథ్య భారత్, శ్రీలంక జట్ల మధ్య జరుగుతున్న ఆరంభ పోరు ప్రారంభమైన కాసేపటికే వర్షం మొదైలంది. దాంతో, అంపైర్లు ఆటను నిలిపివేశారు. 10 ఓవర్లకు టీమిండియా వికెట్ నష్టానికి43 పరుగులు స్కోర్ చేసింది.టాస్ ఓడిన భారత జట్టు బ్యాటింగ్‌కు దిగగా ఆదిలోనే ఓపెనర్ స్మృతి మంధాన(8) ఔటయ్యింది. ఆ తర్వాత ఓపెనర్ ప్రతీకా రావల్(18 నాటౌట్), హర్లీన్ డియోల్(15 నాటౌట్)లు మరో వికెట్ పడకుండా స్కోర్ బోర్డును ఉరికించారు. దాంతో 10 ఓవర్లకు టీమిండియా వికెట్ నష్టానికి43 పరుగులు స్కోర్ చేసింది. వీరిద్దరూ జోరు పెంచుదామనేలోపే వర్షం కురవడం మొదలైంది. దాంతో, సిబ్బంది పరుగున వచ్చి పిచ్‌ను ప్లాస్టిక్ కవర్లతో కప్పివేశారు. ప్రస్తుతానికి చినుకులు తగ్గడంతో సూపర్ సాపర్స్ సాయంతో ఔట్‌ఫీల్డ్‌ను సిద్ధం చేస్తున్నారు. 16:35కు ఆట తిరిగి ప్రారంభం కానుంది.

# మొదటి నుంచీ ఇబ్బందే.. పెళ్లైన రెండో నెలలోనే తెలిసిపోయింది.. చాహల్‌పై ధనశ్రీ షాకింగ్ కామెంట్స్



టీమ్ఇండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్ ధనశ్రీ వర్మ ఇటీవలే తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. ప్రేమ, పెళ్లి, విడాకులు, వివాదాలు, ఆరోపణలతో వీరిద్దరూ నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తున్నారు. ప్రేమించి వివాహం చేసుకున్న ఈ జంట ఈ ఏడాది మార్చిలో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. విడాకుల అనంతరం ఎవరి లైఫ్‌లో వాళ్లు బిజీగా మారిపోయారు. తాజాగా చాహల్‌తో తన వివాహ బంధం గురించి ధనశ్రీ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆ బంధం మొదటి నుంచీ ఇబ్బందుల్లోనే ఉందని పేర్కొన్నారు.ప్రస్తుతం రైజ్ అండ్ ఫాల్ రియాలిటీ షోలో కంటెస్టెంట్‌గా ఉన్న ధనశ్రీ.. తన వివాహం, విడాకులపై షాకింగ్ కామెంట్స్ చేశారు. వివాహం జరిగిన రెండు నెలల్లోనే చాహల్ మోసం బయటపడిందంటూ చెప్పుకొచ్చారు. ఈ షోలో తన వివాహ బంధంపై ధనశ్రీ వర్మకు ఓ ప్రశ్న ఎదురైంది. చాహల్‌ను పెళ్లి చేసుకొని పొరపాటు చేశానని మీకెప్పుడు అనిపించింది..? అని ఓ కంటెస్టెంట్ ధనశ్రీని అడిగారు. దీనికి ధనశ్రీ స్పందిస్తూ.. 'పెళ్లైన మొదటి సంవత్సరం.. రెండో నెలలోనే అతడిని పట్టుకున్నా' అంటూ సమాధానమిచ్చింది. ఆమె కామెంట్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.విడాకుల తర్వాత ధనశ్రీ పెద్ద మొత్తంలో భరణం డిమాండ్ చేసిందనే వార్తలొచ్చాయి. ఈ వార్తలపై ధనశ్రీ ఇటీవలే క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. అవన్నీ ఫేక్ వార్తలు అంటూ కొట్టిపారేశారు. 'నేను, చాహల్ పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నాం. కానీ, నేను ఏమీ మాట్లాడటం లేదని భరణం గురించి ఎవేవో కథనాలు వ్యాపింపజేస్తున్నారు. నాకు నచ్చిన విషయాలపై దృష్టి సారించాలని అమ్మానాన్న సూచించారు. అయినా.. జనాలకు ఇవన్నీ చెప్పి సమయం వృథా చేసుకోవడం నాకు నచ్చదు. ఇక భరణం విషయానికొస్తే అది నాకు అవసరం లేదు. కానీ, నేను రూ. 60 కోట్లు డిమాండ్ చేశానని అందరూ అనుకుంటున్నారు.ఇవన్నీ నిరాధారమైనవి. నేను అంత మొత్తాన్ని డిమాండ్ చేయలేదు. పైగా చాహల్ నుంచి నాకు ఇంతమొత్తం ఇస్తామని సందేశం కూడా రాలేదు. ఈ విషప్రచారం నిజం కాదు. బాధ్యతలేని సంస్థలు తమ ప్రయోజనం కోసం కుటుంబాలను వివాదాల్లోకి లాగుతుంటాయి. ఇలాంటి వార్తలు హానిచేస్తాయి. అందుకే మీడియాను నేను కోరేది ఒక్కటే. దయచేసి తప్పుడు వార్తలు ప్రచారం చేయకండి' అని ధనశ్రీ వర్మ సున్నితంగా హెచ్చరించింది.దంత వైద్యురాలైన ధనశ్రీ 2020 డిసెంబర్ 22న చాహల్‌ను వివాహం చేసుకుంది. కొరియోగ్రాఫర్‌గా, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా తనకంటూ గుర్తింపు తెచ్చుకుంది ధనశ్రీ. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ ఇన్‌స్టాలో రీల్స్ చేస్తూ ఫ్యాన్స్‌ను అలరిస్తూనే ఉన్నారు. అయితే, ఇద్దరి మధ్య వచ్చిన మనస్పర్థలు విడాకులకు దారి తీశాయి. 2020లో వీరి వివాహం జరగగా 2022 నుంచే ఈ ఇద్దరూ విడివిడిగా ఉంటున్న ఈ జంట ఈ ఏడాది ఫిబ్రవరిలో ముంబై ఫ్యామిలీ కోర్టులో విడాకులకు దరఖాస్తు చేసుకున్నారు. ఇక ఈ ఏడాది మార్చి 20న వీరికి విడాకులు మంజూరయ్యాయి.

# ఆ టోర్నీ వల్లే ఆసియా కప్‌లో సక్సెస్ అయ్యా: కుల్దీప్ యాదవ్

ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా విజేతగా నిలవడంలో కుల్దీప్ యాదవ్ కీలక పాత్ర పోషించాడు. 7 మ్యాచ్‌ల్లో 9.29 సగటుతో 17 వికెట్లు పడగొట్టి ఈ టోర్నీ హయ్యెస్ట్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. మిడిల్ ఓవర్లలో ప్రత్యర్థుల పతనాన్ని శాసించాడు. పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లోనూ(4/30) నాలుగు వికెట్లతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అయితే ఈ టోర్నీకి ముందు దులీప్ ట్రోఫీ ఆడటం వల్లే ఆసియా కప్ 2025 టోర్నీలో మెరుగ్గా రాణించగలిగానని కుల్దీప్ యాదవ్ చెప్పుకొచ్చాడు. ఇంగ్లండ్ పర్యటనలో ఒక్క మ్యాచ్ ఆడని కుల్దీప్ యదవ్.. దులీప్ ట్రోఫీ ద్వారా రిథమ్ అందుకున్నానని చెప్పాడు. ఫైనల్ అనంతరం రింకూ సింగ్‌తో కలిసి బీసీసీఐ టీవీతో మాట్లాడాడు.'ఏ బౌలర్‌కు అయినా చాలా కాలంగా క్రికెట్ ఆడనప్పుడు రిథమ్ అందుకోవడం కీలకం. నాకైతే చాలా ముఖ్యం. దాని కోసం నేను దులీప్ ట్రోఫీలో తొలి మ్యాచ్ ఆడాను. అందులో నేను చాలా ఎక్కువగా బౌలింగ్ చేశాను. అందుకే ఈ టోర్నీకి వచ్చేసరికి నా బౌలింగ్ మెరుగైంది. మిడిల్ ఓవర్లలో పరుగులు నియంత్రించడం, వికెట్లు తీయడం నా బాధ్యత. ఈ విషయంలో మా కెప్టెన్‌కు నాపై చాలా నమ్మకం ఉంది. నా బాధ్యతను నేను చాలా బాగా నిర్వర్తించాను. నాకు స్థిరమైన లక్ష్యాలు ఏం లేవు. అవకాశం వచ్చినప్పుడల్లా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడం, జట్టు విజయానికి సహకరించడమే నా పని.'అని కుల్దీప్ యాదవ్ చెప్పుకొచ్చాడు.టీమ్‌మేనేజ్‌మెంట్ ఇచ్చిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించినందుకు సంతోషంగా ఉందని టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తెలిపాడు. 'టీమిండియా విజయంలో తన వంతు పాత్ర పోషించినందుకు సంతోషంగా ఉంది. ముఖ్యంగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్య నాపై పెద్ద బాధ్యతను పెట్టారు. పవర్ ప్లేతో పాటు డెత్ ఓవర్లలో బౌలింగ్ చేయించారు. వారిచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాను. పాకిస్థాన్‌తో ఫైనల్లో వికెట్లు తీయడానికి సంజూ శాంసన్ సహాయం చేశాడు. అతని సూచనలతోనే వికెట్లు తీసాను.'అని వరుణ్ చక్రవర్తి చెప్పుకొచ్చాడు.



# షుగర్ పేషెంట్లు ఈ రోజు నుండి మీరు తినే ఫుడ్స్ లో ఈ 7 ఆహారాలను మినహాయించాలి!



నేడు మనం అనుసరిస్తున్న జీవనశైలితో మధుమేహం మామూలే కాదు, వ్యాధి రోజురోజుకూ పెరుగుతోంది. అధిక రక్త చక్కెర స్థాయిలు గుండెపోటు, స్ట్రోక్, మూత్రపిండాల వ్యాధి లేదా అనేక ఇతర తీవ్రమైన అనారోగ్యాల ప్రమాదాన్ని పెంచుతాయి. మధుమేహం పూర్తిగా నయం కాదు, కానీ సరైన ఆహారం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా దీనిని నియంత్రించవచ్చు. డయాబెటిక్ పేషెంట్లు తినేవాటిలో, త్రాగే విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. స్వీట్లను తగ్గించడమే కాదు, మీరు మీ రోజువారీ ఆహారంలో చేర్చుకునే ప్రతి ఆహారం గురించి అవగాహన ఉండాలి. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఆహారంలో దూరంగా ఉండవలసిన కొన్ని ఆహారపదార్థాల గురించి ఈరోజు కథనం. ఆల్కహాల్ తీసుకునే ముందు ఈ ఆహారాలు తినడం మంచిది, శరీరంలో విషాన్ని తొలగిస్తాయిఆల్కహాల్ తీసుకునే ముందు ఈ ఆహారాలు తినడం మంచిది, శరీరంలో విషాన్ని తొలగిస్తాయి వైట్ గ్రెయిన్ వైట్ బ్రెడ్, పాస్తా మరియు బియ్యం శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్‌లకు ఉదాహరణలు. ప్రాసెసింగ్ సమయంలో ఫైబర్స్ తొలగించబడతాయి. ఫలితంగా, ఈ ఆహారాలు మీ రక్తంలో చక్కెర స్థాయిలను నేరుగా ప్రభావితం చేస్తాయి. రుచిగల పెరుగు సాధారణ పెరుగు మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచిది. కానీ పెరుగులోని వివిధ రుచులు అస్సలు ఆరోగ్యకరమైనవి కావు. సువాసనగల పెరుగులను సాధారణంగా కొవ్వు లేని లేదా తక్కువ కొవ్వు పాలతో తయారు చేస్తారు మరియు కార్బోహైడ్రేట్లు మరియు చక్కెరలు అధికంగా ఉంటాయి, ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి.: మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటం మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి?పానీయాలు చక్కెర పానీయాలు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. ఈ రకమైన పానీయాలలో అదనపు చక్కెర ఉంటుంది, అలాగే ప్రోటీన్, కొవ్వు లేదా ఫైబర్ ఉండదు. బంగాళదుంపలు బంగాళదుంపలు ఎక్కువగా తినడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. బంగాళదుంపలు అధిక ఉఏ వర్గానికి చెందినవి. సోడా డబ్బా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచినట్లే, ఒక కప్పు బంగాళదుంపలు కూడా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచ ుతాయి. తీపి అల్పాహారం తృణధాన్యాలు మధుమేహ వ్యాధిగ్రస్తుల ు అల్పాహారంగా స్వీట్లు తినకూడదు. చాలా తృణధాన్యాలు ఎక్కువగా ప్రాసెస్ చేయబడతాయి మరియు చాలా కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటాయి, ఇవి నేరుగా చక్కెరగా మారుతాయి. తీపి అల్పాహారం తృణధాన్యాలు మధుమేహ వ్యాధిగ్రస్తులు అల్పాహారంగా స్వీట్లు తినకూడదు. చాలా తృణధాన్యాలు ఎక్కువగా ప్రాసెస్ చేయబడతాయి మరియు చాలా కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటాయి, ఇవి నేరుగా చక్కెరగా మారుతాయి. పండ్లు అత్తిపండ్లు, ద్రాక్ష, మామిడి, చెర్రీస్ మరియు అరటిపండ్లు కార్బోహైడ్రేట్లు మరియు ఫ్రక్టోజ్ అని పిలువబడే సహజ చక్కెరలను కలిగి ఉంటాయి, ఈ పండ్లు త్వరగా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. ఈ పండ్లు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఖచ్చితంగా మంచివి కావు. కాబట్టి వీటిని తక్కువగా తినడం లేదా తినకపోవడమే మంచిది. వోట్ మిల్క్ ఓట్ మిల్క్‌లో మాల్టోస్ అనే నిర్దిష్ట రకం చక్కెర ఉంటుంది, ఇది అధిక గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇతర రకాల కార్బోహైడ్రేట్ల మాదిరిగా కాకుండా, మాల్టోస్ రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది.

# ఆల్కహాల్ తీసుకునే ముందు ఈ ఆహారాలు తినడం మంచిది, శరీరంలో విషాన్ని తొలగిస్తాయి



మద్యపానం ఆరోగ్యానికి మంచిది కాదు, మేము మద్యపానాన్ని ప్రోత్సహించడం లేదు. చాలా మంది మద్యం ఆరోగ్యానికి మంచిది కాదని తెలిసినా తాగుతుంటారు. మితంగా మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం కాదని ఓ అధ్యయన నివేదిక చెబుతోంది. కానీ అతిగా తాగితే శరీరానికి హాని కలుగుతుంది. ఆల్కహాల్ తాగే ముందు కొన్ని ఆహారాలు తినడం వల్ల ఆల్కహాల్ శరీరాన్ని అధిగమించకుండా నిరోధించవచ్చు. ఆ ఆహారాలు ఏమిటో చూద్దాం:షుగర్ పేషెంట్లు ఈ రోజు నుండి మీరు తినే ఫుడ్స్ లో ఈ 7 ఆహారాలను మినహాయించాలి!ఆతిజీఎవబివబటతివబి: షుగర్ పేషెంట్లు ఈ రోజు నుండి మీరు తినే ఫుడ్స్ లో ఈ 7 ఆహారాలను మినహాయించాలి! గుడ్డు ఖాళీ కడుపుతో మద్యం సేవించవద్దు. ఆల్కహాల్ తాగే ముందు గుడ్లు తినడం మంచిది. కడుపు నిండితే ఆల్కహాల్ తీసుకోవడం తగ్గుతుంది. అలాగే ఖాళీ కడుపుతో సేవిస్తే త్వరగా నిండుగా ఉండడంతో పాటు శరీర సమతుల్యత కోల్పోయి మృదువుగా మారుతుంది. ఓట్స్ ఓట్స్ తినడం వల్ల కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. ఓట్స్ తినడం వల్ల ఆల్కహాల్ కాలేయాన్ని ప్రభావితం చేయకుండా నిరోధించవచ్చు, కానీ మితంగా మాత్రమే. అరటిపండు అరటిపండ్లు ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను నివారిస్తాయి. ఆల్కహాల్ తాగడం వల్ల శరీరంలోని నీటిశాతం తగ్గుతుంది మరియు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది, ఇది జరగకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. పుల్లటి పెరుగు త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది!కానీ ఎలాతినాలి?ఇక్కడ కొన్నిచిట్కాలుజపుల్లటి పెరుగు త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది!కానీ ఎలాతినాలి?ఇక్కడ కొన్నిచిట్కాలు సాల్మన్ సాల్మన్ చేపలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి, ఇది ఆల్కహాల్ యొక్క ప్రతికూల ప్రభావాలను నివారిస్తుంది. సాల్మన్ చేపలో ప్రోటీన్ అధికంగా ఉంటుంది, ఇది ఆల్కహాల్ శరీరం త్వరగా గ్రహించకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. పెరుగు సాధారణంగా ఆల్కహాల్ తాగేటప్పుడు పెరుగును తినరు, కానీ పెరుగు తీసుకోవడం వల్ల శరీరంపై ఆల్కహాల్ వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను నివారించవచ్చు. బెర్రీలు మద్యం సేవించే ముందు బెర్రీలు తినాలి. దీంతో శరీరంలో డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు. మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి? మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి? ద్రాక్షపండు మద్యం సేవించే ముందు ద్రాక్షపండు తినడం మంచిది. ఇది ఫ్యాటీ లివర్ సమస్యను నివారిస్తుంది. పుచ్చకాయ మరియు కీరదోసకాయ ఆల్కహాల్ తాగే ముందు పుచ్చకాయ మరియు కీరకాయలను తింటే మంచిది, ఇది శరీరంలో నీటి శాతం మెయింటెయిన్ చేయడానికి సహాయపడుతుంది. అలాగే శరీరానికి పోషకాలు అందుతాయి.

# మీ ముఖం తాజాదనంతో మెరిసిపోవడానికి పుదీనాను ఇలా ఉపయోగించండి...



చర్మ సంరక్షణ కోసం పుదీనాను ఉపయోగించడం గురించి మీరు ఎప్పుడైనా ఆలోచించారా? పుదీనా ఆహారంలో మాత్రమే కాకుండా చర్మం మరియు జుట్టు సంరక్షణలో కూడా ఉపయోగించే ఒక అద్భుత పదార్థం. ఇది మీ శరీరం, చర్మం మరియు జుట్టుకు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. పుదీనా జీర్ణక్రియలో సహాయపడుతుంది మరియు ఎసిడిటీని తొలగిస్తుంది. నిర్దిష్ట ఫైటోకెమికల్స్ ఉనికి పుదీనా ఆకుల యొక్క చికిత్సా ప్రయోజనాలకు కారణమవుతుంది. ఈ ఫ్లేవనాయిడ్లు, ఫినాల్స్ మరియు కెరోటినాయిడ్లు సహజంగా లభించే యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు మీ చర్మానికి అద్భుతాలు చేస్తాయి. జిడ్డు చర్మం ఉన్నవారు మొటిమలు వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్యను కూడా ఎఫెక్టివ్ గా తొలగిస్తుంది. పుదీనా ఆకుల యొక్క శక్తివంతమైన శోథ నిరోధక ప్రభావాలు పొడి, దురద చర్మం మరియు కోతలు, గాయాలు మరియు దోమల కాటులను సమర్థవంతంగా నయం చేస్తాయి.పుదీనా యొక్క ఈ అద్భుతమైన ప్రయోజనాల గురించి ఇప్పుడు మీరు తెలుసుకోబోతున్నారు. మెరిసే చర్మం కోసం దీన్ని ఉపయోగించే కొన్ని అద్భుతమైన మార్గాలు ఇక్కడ ఉన్నాయి. మొటిమలు మరియు మచ్చలను వదిలించుకోవడానికి రోజ్ వాటర్ ఇలా ఉపయోగించండిమొటిమలు మరియు మచ్చలను వదిలించుకోవడానికి రోజ్ వాటర్ ఇలా ఉపయోగించండి పుదీనా మరియు అరటిపండు ఫేస్ ప్యాక్ అరటిపండ్లలో విటమిన్లు, పొటాషియం, అమైనో ఆమ్లాలు, జింక్ మరియు చర్మానికి పోషణ మరియు తేమను అందించే ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అవి డ్యామేజ్‌ని నివారిస్తాయి మరియు మొటిమల మచ్చలను కవర్ చేస్తాయి. ఈ ఫేస్ ప్యాక్‌లో పుదీనా ఉంటుంది. ఇది చర్మం యొక్క ఆరోగ్యాన్ని మరియు స్థితిస్థాపకతను మెరుగుపరుస్తుంది, ఇది మెరుస్తూ ఉంటుంది. ఎలా ఉపయోగించాలి?: పండిన అరటిపండు తొక్క తీసి ముక్కలుగా కోయాలి. వాటికి కొన్ని పుదీనా ఆకులను వేసి మెత్తగా రుబ్బాలి. ఈ ప్యాక్‌ను ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల పాటు ఉంచి, చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. పుదీనా టోనర్ మీ ముఖం నిస్తేజంగా మరియు అలసిపోయిన చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చేందుకు పుదీనా టోనర్ ఒక పర్ఫెక్ట్ హోం రెమెడీ. ఇది మీ చర్మాన్ని పునరుజ్జీవింపజేసి కాంతివంతం చేస్తుంది. ఎలా ఉపయోగించాలి?: ఒక కప్పు పుదీనా ఆకులను తరిగి పక్కన పెట్టుకుని పుదీనా టోనర్‌ని తయారు చేసుకోవాలి. ఒకటిన్నర కప్పుల నీటిని మరిగించి, తరిగిన పుదీనా ఆకులను వేసి, మూతతో కప్పి, మంటను ఆపివేయండి. నీరు చల్లారిన తర్వాత, దానిని వడకట్టి శుభ్రమైన, పొడి బాటిల్‌లో నిల్వ చేసి టోనర్‌గా ఉపయోగించండి. పుదీనా మరియు ముల్తానీ మిట్టి చర్మానికి అనుకూలమైన పదార్థాలతో సమృద్ధిగా ఉన్న ముల్తానీ మిట్టి వేసవి మరియు వర్షాకాలం వల్ల వచ్చే మొటిమలు మరియు మచ్చలను తగ్గించడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. చమురును నియంత్రించడానికి ఇది ఉత్తమమైన ఉత్పత్తులలో ఒకటి. ముల్తానీ మిట్టిని పుదీనా ఆకులతో కలిపి తింటే రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయి. ఈ పుదీనా ఫేస్ ప్యాక్ మీ చర్మానికి పోషణనిస్తుంది మరియు అదనపు జిడ్డును తొలగిస్తుంది. ఇది మీ చర్మం యొక్క తేమ సమతుల్యతను పునరుద్ధరించడంలో సహాయపడే తేనె మరియు పెరుగును కలిగి ఉంటుంది. ఎలా ఉపయోగించాలి?: ఒక టీస్పూన్ పెరుగులో ఒక టీస్పూన్ ముల్తానీ మిట్టి కలపాలి. పుదీనా ఆకులను గ్రైండ్ చేసి అందులో వేయాలి. కొన్ని చుక్కల తేనె వేసి అన్నింటినీ బాగా కలపాలి. ఈ ఫేస్ ప్యాక్‌ని మీ ముఖంపై 15 నిమిషాల పాటు అప్లై చేయండి. అప్పుడు, మీ ముఖాన్ని నీటితో కడగాలి. పుదీనా మరియు రోజ్‌వాటర్ సీరం ఎర్రబడిన చర్మాన్ని ఓదార్పు చేయడానికి ఉత్తమమైన పదార్థాలలో ఒకటి రోజ్ వాటర్. మరోవైపు, గ్లిజరిన్ యొక్క మాయిశ్చరైజింగ్ లక్షణాల ద్వారా మీ చర్మం యొక్క రూపాన్ని మెరుగుపరుస్తుంది. పుదీనా ఆకులు మొటిమలను నయం చేయడంలో సహాయపడతాయి మరియు వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తాయి. మీరు ఈ పదార్థాలన్నింటినీ మిళితం చేసినప్పుడు, మీరు ఏదైనా చర్మ సమస్యకు ఆచరణాత్మకంగా చికిత్స చేయగల శక్తివంతమైన ఫేస్ సీరమ్‌ను సృష్టించవచ్చు. ఈ లైట్ ఫేస్ సీరమ్ యొక్క రోజువారీ ఉపయోగం ఆరోగ్యకరమైన, సమస్య లేని చర్మాన్ని నిర్వహించడానికి సిఫార్సు చేయబడింది. ఎలా ఉపయోగించాలి? 8-10 పుదీనా ఆకులను పేస్ట్‌లా గ్రైండ్ చేసి, ఆ పేస్ట్‌ను గాజు పాత్రకు బదిలీ చేయండి. దానికి 10 మి.లీ రోజ్ వాటర్ కలపండి. దానికి 7-8 చుక్కల గ్లిజరిన్ వేసి బాగా కలపాలి. మిశ్రమాన్ని శీతలీకరించండి మరియు అన్నింటినీ కలిపి ఉంచండి. మరుసటి రోజు కంటెంట్‌లను వడకట్టి, అన్నింటినీ శుభ్రమైన సీసాలోకి బదిలీ చేయండి. మీ చర్మం చికాకుగా మరియు పొడిగా అనిపించినప్పుడల్లా ఈ సీరమ్‌ను మీ ముఖంపై' స్ప్రే చేసుకోండి

# 'సూపర్‌ఫుడ్' ఏలకులు ఆకలిని పెంచుతాయి, కొవ్వును కాల్చేస్తాయి, పొట్ట కరిగిపోతుంది: అధ్యయనం

మన వంటగదిలో లభించే మొత్తం మసాలా దినుసులు ఎంత ప్రయోజనకరమైనవి, వాటి గురించి మీలో చాలా మందికి తెలుసు మరియు కొంతమందికి తెలియకపోవచ్చు. చిన్న ఏలకులు చెప్పడానికి ఒక చిన్న మసాలా కానీ దాని వాసన ఆహారాన్ని చాలా రుచిగా చేస్తుంది. ఏలకులు ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన మసాలా మరియు ఒక వెచ్చని మూలికా రుచి మరియు యూకలిప్టస్, పుదీనా మరియు మిరియాలు మిళితం చేసే సువాసనను కలిగి ఉంటుంది. చిన్న ఏలకులను ఆకుపచ్చ ఏలకులు అని కూడా పిలుస్తారు మరియు సాధారణంగా మనం దీనిని ఖీర్, బిర్యానీ, కూర లేదా టీలో సమృద్ధిగా ఉపయోగిస్తాము. ఈ సుగంధ మసాలా వంటకాలకు రిఫ్రెష్ రుచిని జోడించడమే కాకుండా, వాటిని ఒక స్థాయిలో ఆరోగ్యకరమైనదిగా చేస్తుంది. ఏలకులు ఆరోగ్యాన్ని పెంపొందించే ముఖ్యమైన నూనెలను కలిగి ఉంటాయి. అదనంగా, ఇది యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీబయాటిక్ లక్షణాలను కలిగి ఉంటుంది మరియు జీర్ణ ఆరోగ్యానికి ప్రయోజనం చేకూరుస్తుంది. ఏలకులు వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది ఆరోగ్యకరమైన లక్షణాలతో నిండి ఉంది. ఏలకులు కూడా బరువు తగ్గడంలో సహాయపడతాయని తేలింది. మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి? మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి? ఆఐ పబ్లిషింగ్ ద్వారా హీలింగ్ ఫుడ్స్ అనే పుస్తకం ప్రకారం, "జీర్ణసంబంధమైన సహాయం, తరచుగా మూత్రవిసర్జన చేయడంలో ప్రయోజనకరమైనది మరియు శరీర కొవ్వును మరింత సమర్థవంతంగా కరిగించడానికి సహాయపడుతుంది." అజీర్ణం, మలబద్ధకం మరియు నీరు నిలుపుదల వంటి పరిస్థితులను నిర్వహించడంలో కూడా సహాయపడుతుంది, ఏలకులు ఒక ముఖ్యమైన బరువు తగ్గించే మసాలా. ఇలాంటి పరిస్థితులను అరికట్టాలంటే రోజూ యాలకుల నీటిని తాగడం ఉత్తమమైన మార్గాలలో ఒకటిగా చెప్పబడింది. మీరు దీన్ని మీ ఆహారంలో ఎందుకు చేర్చుకోవాలి మరియు ఆరోగ్యకరమైన రీతిలో బరువు తగ్గడానికి దీన్ని ఎలా ఉపయోగించాలో మేము మీకు చెప్తాము.

# మాంసాహారులా..? అయితే మీ ఆహారంలో మటన్ ఎక్కువగా చేర్చుకోండి ఎందుకంటే ఇందులో లాభాలు చాలా ఉన్నాయి!!

మాంసాహార ఆహారాలలో మటన్ ఆరోగ్యకరమైనది. మరియు మటన్ కూడా అత్యంత ప్రజాదరణ పొందిన మాంసాహార ఆహారం. మటన్ తినడం వల్ల శరీరంలోని అనేక సమస్యలు నయమవుతాయి. ముఖ్యంగా కాన్పు సమస్యలు, అంగస్తంభన సమస్యలు ఉన్నవారు చికెన్ మానేసి మటన్ తినడం మంచిది. దీనికి ప్రధాన కారణం మటన్‌లో విటమిన్ బి1, బి2, బి3, బి9, బి12, ఇ, కె, కోలిన్, ప్రొటీన్లు, మంచి కొవ్వులు, అమినో యాసిడ్లు, మాంగనీస్, కాల్షియం, ఐరన్, జింక్, కాపర్, ఫాస్పరస్, సెలీనియం వంటి మినరల్స్ ఉంటాయి. మరియు ఎలక్ట్రోలైట్స్ సోడియం, పొటాయం ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ మొదలైన వాటిలో కూడా సమృద్ధిగా ఉంటుంది.ఆల్కహాల్ తీసుకునే ముందు ఈ ఆహారాలు తినడం మంచిది, శరీరంలో విషాన్ని తొలగిస్తాయిఆల్కహాల్ తీసుకునే ముందు ఈ ఆహారాలు తినడం మంచిది, శరీరంలో విషాన్ని తొలగిస్తాయి మటన్ లో ఇన్ని న్యూట్రీషియన్స్ ఉంటే.. తింటే ఎన్ని లాభాలు వస్తాయో ఒక్కసారి ఆలోచించండి. సరే, ఇప్పుడు మటన్ తినడం వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో చూద్దాం. గుండె బలపడుతుంది మటన్ గుండెను బలపరుస్తుంది. మటన్‌లో సంతృప్త కొవ్వు తక్కువగా ఉంటుంది మరియు అసంతృప్త కొవ్వు ఎక్కువగా ఉంటుంది, ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పుల్లటి పెరుగు త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది!కానీ ఎలాతినాలి?ఇక్కడ కొన్నిచిట్కాల:పుల్లటి పెరుగు త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది!కానీ ఎలాతినాలి?ఇక్కడ కొన్నిచిట్కాలు కొలెస్ట్రాల్ స్థాయిలు మటన్‌లో అసంతృప్త కొవ్వులు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీరంలోని మంచి కొవ్వుల నాణ్యతను పెంచుతాయి మరియు చెడు కొవ్వులను తొలగిస్తాయి. కాబట్టి మటన్ తింటే శరీరంలో కొలెస్ట్రాల్ సమస్యను దూరం చేసుకోవచ్చు. మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి?ఖీవలవతీబవ ఆతిజీఎవబివబ: మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి? బరువును తగ్గిస్తుంది త్వరగా బరువు తగ్గాలనుకునే వారు మటన్ తినడం చాలా మంచిది. ఎందుకంటే ఇందులోని ప్రొటీన్ ఆకలిని అరికట్టి, ఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. మరియు ఇందులో కొవ్వు పదార్థాలు తక్కువగా ఉండటం వల్ల బరువు పెరగకుండా చేస్తుంది. గర్భిణీ స్త్రీలకు మంచిది గర్భధారణ సమయంలో మహిళలు రక్తహీనతకు గురవుతారు. కాబట్టి గర్భిణీలు మటన్ తింటే అందులోని ఐరన్ హిమోగ్లోబిన్ స్థాయిని పెంచి శరీరంలో రక్త ప్రసరణను పెంచుతుంది. ఇది ముఖ్యంగా గర్భాశయంలో సాధారణ రక్త ప్రసరణకు దారితీస్తుంది. క్యాన్సర్‌ను నివారిస్తుంది మీరు మటన్ తింటే, ఇందులో బి విటమిన్లు, సెలీనియం మరియు కోలిన్ ఉంటాయి, ఇవి శరీరాన్ని ఎలాంటి క్యాన్సర్ నుండి కాపాడతాయి. పురుషులను బలపరుస్తుంది మటన్‌లో టార్పెడో మరియు బైల్ వాటర్ ఉంటాయి. ఇవి పురుషుల వంధ్యత్వ సమస్యలను నయం చేస్తాయి. ఇక మగవారు మటన్ ఎక్కువగా తింటే శారీరక బలం కూడా పెరుగుతుంది. బహిష్టు నొప్పి మటన్ లో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల శరీరంలో మంచి నాణ్యమైన రక్తాన్ని ప్రోత్సహిస్తుంది మరియు అంతర్గత గాయాలను నివారిస్తుంది. ముఖ్యంగా మహిళలు మటన్ ఎక్కువగా తింటే బహిష్టు సమయంలో తీవ్రమైన నొప్పి రాకుండా చూసుకోవచ్చు. మధుమేహాన్ని నయం చేస్తుంది క్రమం తప్పకుండా మటన్ తింటే అందులోని పోషకాలు మధుమేహాన్ని నివారిస్తాయి. ముఖ్యంగా మటన్ తినడం ద్వారా టైప్-2 మధుమేహాన్ని నివారించవచ్చు. జీవక్రియను పెంచుతుంది మటన్ లో ఉండే నియాసిన్ అనే విటమిన్ శరీరంలోని జీవక్రియను పెంచి శక్తిని మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది మటన్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్ మరియు ఇతర పదార్థాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా వారానికి రెండు సార్లు మటన్ తింటే మీ శరీరంలో సానుకూల మార్పు కనిపిస్తుంది. మెదడుకు మంచిది విద్యార్థులకు చికెన్ కంటే ఎక్కువ మటన్ ఇస్తే మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఫలితంగా పిల్లలు చదువులో రాణిస్తారు. ఒత్తిడిని దూరం చేస్తుంది మీరు చాలా ఒత్తిడిలో ఉన్నప్పుడు, మటన్ తినడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చు మరియు మీరు మంచి అనుభూతి చెందుతారు.






# హీరోయిన్ ని చీట్ చేసిన టీచర్లు!



మాలీవుడ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ టాలీవుడ్ కెరీర్ దేదీప్య మానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. స్టార్ హీరోలతో రాని సక్సెస్ అమ్మడికి మీడియం రేంజ్ హీరోలతో రావడంతో? విజయవంతమైన ప్రయాణాన్ని కొనసా గిస్తోంది. ఇటీవలే 'కిష్కింధపురి'తో మరో విజయం అందుకుంది. హారర్ థ్రిల్లర్ సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. త్వరలో 'బైసన్' తో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతోంది. ఈ సందర్భంగా స్కూల్లో టీచర్లు తనను ఎలా మోసం చేసారో గుర్తు చేసుకుంది. అనుపమకు చిన్న నాటి నుంచి నటనంటే ఆసక్తి. కానీ స్కూల్ టాపర్స్ కి మాత్రమే సినిమాల్లో అవకాశాలు వస్తాయి? అని తన టీచర్లు చెప్పేవారుట. బాగా చదివిన వాళ్లకే డైలాగులు చెప్పడం వస్తుందని..వాళ్లు మాత్రమే సినిమాల్లో రాణిస్తారని చెప్పేవారుట. ఆ మాటలను అనుపమ మనసులో ఆవయసులోనే బలంగా వెళ్లిపోయాయి. కానీ అనుపమ చదువులో వీక్. దీంతో తాను నటిగా పనికిరానని ఆ వయసులోనే నిర్ణయించుకుందిట. సరిగ్గా చదవలేని వాళ్ల పరిస్థితి ఇలాగే ఉంటుందని బాధ పడిందిట. దీంతో నటించాలి అనే ఆలోచన మైండ్ లో నుంచి తొలగించిందిట. కానీ కాస్త ఊహ తెలిసాకే అసలు సత్యం బోధపడింది. లెక్కలన్నీ 100% కరెక్ట్!! నటనకు..చదువుకు ఎంత మాత్రం సంబంధం లేదని గ్రహించినట్లు తెలిపింది. ఇంకా చెప్పాలంటే సరిగ్గా చదువురాని వాళ్లే సినిమాల్లో ఉంటారని ఇంకాస్త క్లారిటీ వచ్చిందదంది. చిన్నప్పుడు టీచర్లు చెప్పిందంతా బాగా చదువుతారు ? అన్న కారణంతోనే అలా ప్రేరేపించేవారని తెలిపింది. ప్రస్తుతం అనుపమ తమిళ, మలయాళంలో సినిమాలు చేస్తోంది. 'బైసన్', 'లాక్ డౌన్', 'పెట్ డిటెక్టివ్' లాంటి సినిమాల్లో నటిస్తోంది. 'కిష్కింధపురి'తో టాలీవుడ్ లో మరో సక్సెస్ అందుకున్న నేపథ్యంలో కొత్త అవకాశాలు వచ్చే అవకాశం ఉంది.ఇప్పటికే కొన్ని కొత్త సినిమాలకు సైన్ చేసిందన్న ప్రచారం ఉంది. కానీ అనుపమ వాటి వివరాలు అధికారికంగా వెల్లడించలేదు. దసరా సందర్భంగా చాలా సినిమాలు లాంచ్ అవుతాయి. మరి వాటిలో అనుపమ నటించే సినిమా ఏదైనా లాంచ్ అవుతుందా? అన్నది చూడాలి.' ప్రేమమ్' రీమేక్ తో అనుపమ టాలీవుడ్ కి పరిచయమైన సంగతి తెలిసిందే.



# పుత్తడిబొమ్మలా అందంగా ముస్తాబైన ఆషురెడ్డి..



గ్లామర్ వలకబోయడం లోనే కాదు సాంప్రదాయంగా కనిపించి అభిమానులను ఆకట్టుకోవడంలో కూడా ముందుంటుంది ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ ఆషురెడ్డి. తన అందంతో.. వాక్చాతుర్యంతో అందరినీ అబ్బురపరిచే ఈ ముద్దుగుమ్మ.. అప్పుడప్పుడు సాంప్రదాయంగా కనిపించి అందరినీ అలరిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే తాజాగా బతుకమ్మ సెలబ్రేషన్స్ ఒకవైపు.. దేవీ నవరాత్రులు మరొకవైపు ఘనంగా జరుగుతుండగా.. ఈ సందర్భంగా పుత్తడి బొమ్మలా సాంప్రదాయంగా రెడీ అయ్యి అందరి చూపును తన వైపు తిప్పుకుంది. పట్టు పరికిణిలో కనిపించి అందుకు తగ్గట్టుగా జువెలరీ ధరించిన ఈమె చాలా సాంప్రదాయంగా కనిపిస్తోంది. ఆషురెడ్డిని తొలిసారి ఇలా చూస్తున్నాం అంటూ ఆమె అభిమానులు సైతం ఆమె అందానికి మంత్రముగ్ధులవుతున్నారు. ఆషురెడ్డి ఒక షోలో భాగంగా సెలబ్రేషన్స్ చేసుకుంటూ ఈ ఫోటోలను షేర్ చేసింది.. అందులో స్రవంతి చొక్కారపు కూడా చాలా అందంగా కనిపిస్తోందని చెప్పవచ్చు.. ముఖ్యంగా ఈ ఇద్దరు సాంప్రదాయంగా కనిపించి అభిమానులను తమ అందంతో కట్టిపడేస్తున్నారు. ఆషురెడ్డి కెరియర్ విషయానికే వస్తే.. ఎక్కడో అమెరికాలో సాఫ్ట్వేర్ గా ఉద్యోగం చేసుకుంటూ కెరియర్ ను కొనసాగిస్తున్న ఈమె పవన్ కళ్యాణ్ కి డైహార్డ్ ఫ్యాన్ అన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఆయన కోసమే తాను ఉద్యోగం వదిలేసి వచ్చానని ఇప్పటికే ఎన్నోసార్లు చెప్పింది కూడా.. అలా ఉద్యోగం మానేసి ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈమె.. ఇక్కడే పలు ఆల్బమ్ సాంగ్స్ చేస్తూ మరింత పాపులారిటీ అందుకుంది. ముఖ్యంగా తన అందంతో జూనియర్ సమంత అనే బిరుదును కూడా దక్కించుకుంది ఆషురెడ్డి. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ ఫోటోలను షేర్ చేస్తూ అటు వెకేషన్స్ కూడా ఎంజాయ్ చేస్తున్న విషయం తెలిసిందే. లెక్కలన్నీ 100% కరెక్ట్!! ంటలవతీబితిబవఎవనిబి ప్రస్తుతం సుధీర్ హోస్టా వ్యవహరిస్తున్న ఫ్యామిలీ స్టార్స్ అనే షోలో సుధీర్ తో పాటు హోస్టా వ్యవహరిస్తూ కెరియర్ ను కొనసాగిస్తోంది. అంతేకాదు గతంలో బిగ్ బాస్ హౌస్ లోకి కూడా అడుగుపెట్టిన ఈమె.. అక్కడ కూడా తన పెర్ఫార్మెన్స్ తో అందరినీ అబ్బురపరిచింది. ఇదిలా ఉండగా.. ప్రముఖ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తో ఈమె ప్రేమలో ఉందని.. త్వరలోనే పెళ్లి కూడా చేసుకోబోతున్నారు అంటూ వార్తలు వైరల్ అవ్వగా.. అందులో నిజం లేదని కొట్టిపారేసింది. ంశ్రీబనీ ఖీవజీట - పారిష్ ఫ్యాషన్ వీక్ లో ఐశ్వర్యరాయ్.. డ్రెస్ ప్రత్యేకతలు తెలిస్తే గుండె గుబేల్! ఇకపోతే ఈమె రామ్ గోపాల్ వర్మ ఇంటర్వ్యూలతో భారీ పాపులారిటీ దక్కించుకున్న విషయం తెలిసిందే. ఆయనతో ఇంటర్వ్యూలో చాలా బోల్డుగా కనిపించడమే కాకుండా మాట తీరుతో కూడా అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఆ తర్వాత వర్మ ఈమె కాలి వేలును నోట్లో పెట్టుకోవడం కూడా అప్పట్లో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఎంతైతే పాపులారిటీ అందుకుందో అంతే విమర్శలు కూడా ఎదుర్కొంది ఆషురెడ్డి. ఇప్పుడు సినిమాలలో కూడా కనిపించిన ఈమె కెరీర్లో మంచి హోదాలో కొనసాగాలని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

# బుల్లితెర క్వీన్ ఏక్తా మెచ్చిన ఐదుగురు మహిళలు



బుల్లితెర టీఆర్పీ క్వీన్... మహిళా గేమ్ ఛేంజర్... టెలివిజన్ జార్నా.. పిలుపు ఏదైనా అందుకు అర్హత ఒకే ఒక్కరికి ఉంది. అది బుల్లితెర క్వీన్ ఏక్తాకపూర్. టీవీ రంగంలో అదిరిపోయే టీఆర్పీలతో సంచలన షోలను నిర్వహించడంలో ఏక్తాకపూర్ ని మించిన వారు లేరు. అదే సమయంలో పెద్దతెరపైనా మహిళా నిర్మాతగా ఏక్తాకపూర్ బోల్డ్ గా ప్రయోగాలు ఎప్పుడూ చర్చనీయాంశమే. బుల్లితెరపై 'క్యుంకీ సాస్ భీ కభీ బహు థి' నుండి 'నాగిన్-7' వరకూ ఏక్తా చేయని ప్రయోగం లేదు. బుల్లితెర వెండితెర రంగంలో మారుతున్న ట్రెండ్ గురించి ఏక్తా టైమ్స్ కాన్ క్లేవ్ లో మాట్లాడింది. "క్వీన్ ఆఫ్ కంటెంట్: ఉమెన్ హూ షేప్డ్ ఇండియన్ స్క్రీన్స్' సెషన్‌లో మహిళా నిర్మాతలు ఎలా కొత్త రూల్స్ తిరగరాస్తున్నారో ఏక్తా వెల్లడించారు. వినోదరంగంలో ఐదుగురు ఉత్తమ సమకాలీన మహిళల గురించి చెప్పాల్సిందిగా ఏక్తాను కోరగా, గుణీత్ మోంగా, రియా కపూర్, జోయా అక్తర్, దీపికా పదుకొనే, కరీనా కపూర్ ఖాన్ అని చెప్పింది. గునీత్ మోంగాతో కలిసి 'కథల్' అనే చిత్రం తెరకెక్కించగా ఉత్తమ హిందీ చిత్రంగా జాతీయ అవార్డును గెలుచుకుంది. రియా కపూర్ తో 'క్రూ', థాంక్యూ చిత్రాలకు ఏక్తా పని చేసింది. కరీనాతో కలిసి 'క్రూ', 'బకింగ్‌హామ్ మర్డర్స్' చిత్రాలకు సహ నిర్మాతగా చేసింది.. కానీ ఇంకా జోయా అక్తర్, దీపికతో కలిసి పని చేయలేదు. భవిష్యత్‌లో కలిసి పని చేసేందుకు ఆస్కారం ఉందని తెలిపింది. సెన్సార్ బోర్డ్ గురించి అభిప్రాయం చెబుతూ... 'చాలా అవసరమైన ఇబ్బంది!' అని వ్యాఖ్యానించింది. బుల్లితెర, వెండితెర వినోదంలో సినిమాలను చంపడం అంటే ఏమిటో కూడా నిర్వచనం ఇచ్చింది. సినిమా టీవీ రంగాన్ని చంపడానికి కారణం ..తారల సిబ్బంది ఖర్చులను నిర్మాతలు మోయడం అని కూడా ఏక్తా చెప్పింది. బుల్లితెరకు సిటీ ప్రేక్షకులు లేరని, యువత డిజిటల్‌కు దూరమయ్యారని కూడా ఏక్తా పేర్కొన్నారు. ఓటీటీలు, సినిమాల వల్ల బుల్లితెర మాధ్యమానికి ముప్పు లేదని కూడా ఏక్తా వెల్లడించింది. టీఆర్పీ రేసు గతానికి సంబంధించినదని ఏక్తా కూడా ఒప్పుకుంది. ఏక్తా జీవితాన్ని ఎప్పుడైనా టీవీ సిరీస్‌గా మార్చాల్సి వస్తే? అన్న ప్రశ్నకు... 'కసౌతి జిందగీ కే' అని టైటిల్ పెడతానని సరదాగా వ్యాఖ్యానించింది. ఏక్తా కపూర్ త్వరలో కలర్స్ టీవీలో 'నాగిన్' ఏడవ భాగాన్ని ప్రారంభించనుంది.







Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**